



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




హోంమంత్రి అమిత్‌షాతో చంద్రబాబు భేటీ 5

# పోలవరం కలను.. సాకారం చేస్తున్నాం





పోలవరం ప్రాజెక్టును ఏదో ప్రాంతానికి పరిమితమైన ప్రాజెక్టుగా చూడకూడదు.. ఈ ప్రాజెక్టు తెలుగు జాతికి గర్వకారణం. అనుకున్న సమయాని కన్నా ముందే జాతికి అంకితం చేసేలా వేగంగా పనులు జరిగేలా అధికారులను ఆదేశించాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే నిర్మాణంలో జాప్యం జరిగింది. నీళ్లపై రాజకీయాలు చేయొద్దని తెలంగాణను కోరుతున్నా. వృథా జలాలను సద్వినియోగం చేసుకుందాం. రాయలసీమ లిఫ్ట్ పేరుతో వైసీపీ రాజకీయం సిగ్గుచేటు. అనుమతుల్లేకుండా ప్రారంభించి అడ్డగో లుగా దోచుకున్నారు. వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు.

- వచ్చే ఏడాది మార్చికి పూర్తి అయ్యేలా చర్యలు
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జాప్యం జరిగింది
- నీళ్లపై రాజకీయాలు చేయొద్దని తెలంగాణను కోరుతున్నా
- వృథా జలాలను సద్వినియోగం చేసుకుందాం
- నదుల అనుసంధానంతో తెలంగాణకూ మేలు
- రాయలసీమ లిఫ్ట్ పేరుతో వైసీపీ రాజకీయం సిగ్గుచేటు
- అనుమతుల్లేకుండా ఆరంభించారు..అడ్డగోలుగా దోచేశారు
- వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- పోలవరం నిర్మాణ పనుల పరిశీలన, పూర్తిస్థాయిలో సమీక్ష

2



ఏపీలో హైవే నిర్మాణం..

## ఎన్‌హెచ్ఏఐ రెండు గిన్నిస్ రికార్డులు

- 10,675 మెట్రిక్ టన్నుల బిట్యూమనస్ కాంక్రీట్
- 24 గంటల్లోనే 28.95 కి.మీ రహదారి నిర్మాణం
- భారత ప్రభుత్వ దృక్పథానికి నిదర్శనం: చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారి నిర్మాణం విషయంలో ఎన్‌హెచ్ఏఐ రెండు గిన్నిస్ రికార్డులు సాధించిందని సీఎం చంద్ర బాబు ప్రకటించారు. బెంగళూరు- కడప- విజయవాడ ఎకనామిక్ కారిడార్ (ఎన్‌హెచ్-544జీ)లో 24 గంటల్లో 10,675 మెట్రిక్ టన్నుల బిట్యూమనస్ కాంక్రీట్ నిరంతరా యంగా వేసినట్లు చెప్పారు. అదేవిధంగా 24 గంటల్లోనే 28.95 లేన్ కిలోమీటర్ల రహదారి ఏర్పాటైందన్నారు. ఈ ఘనత దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై భారత ప్రభుత్వ దృక్పథానికి నిదర్శనమని తెలిపారు.

## తక్కువ ధరకు భూములిస్తే తప్పేంటి?

- పెద్ద కంపెనీలతో రాష్ట్రానికి పెట్టుబడులు
- యువతకు ఉద్యోగాలు రాకూడదా?
- సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాను
- ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకునే బాధ్యత మాపై ఉంది
- మీడియా సమావేశంలో మంత్రి నారా లోకేష్

4



ఫార్చ్యూన్-500 కంపెనీలకు 99 పైసలకే మొత్తం భూమి ఇస్తాం..తప్పేంటి? యువతకు ఉద్యోగాలు కల్పించేందుకే ఇక్కడ ఉన్నాం. ఐదేళ్లలో వైసీపీ చేయలేనిది మేం 18 నెలల్లో చేశాం. ఇన్సెంటివ్స్‌తో పాటు భూములు కూడా తక్కువ ధరకు ఇవ్వబట్టే కాగ్నిజెంట్, టీసీఎస్, గూగుల్ వంటి సంస్థలు రాష్ట్రానికి వచ్చా యి. దేశంలో మిగతా రాష్ట్రాలతో పోలిస్తే పెట్టుబడుల్లో ఏపీ నెం.1 స్థానంలో ఉంది. 25 శాతం పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఒకే రాష్ట్రం..ఒకే రాజధాని..అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం.

## ప్రభుత్వ ఆధీనంలోనే పీపీపీ మోడల్ ఆసుపత్రులు



- ఎన్ఎంసీ నిబంధనల మేరకే సీట్ల భర్తీ
- జాతీయ వైద్యమండలి చైర్మన్ అభిజిత్ సేథ్

విజయవాడ, : వైద్య కళాశాలలు గుర్తింపు ప్రక్రియను సరళతరం చేయనున్నామని జాతీయ వైద్యమండలి చైర్మన్ అభిజిత్ సేథ్ తెలిపారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో అనవసర ఆలస్యాన్ని నివారించనున్నట్టు చెప్పారు. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డితో కలిసి అభిజిత్ సేథ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. పీపీపీ మోడల్లో నిర్వహించే ఆసుపత్రులు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయని, పీపీపీ విధానం ద్వారా రోగులకు చికిత్స ఉచితంగా లేదా రాయితీపై అందుతుందని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు, ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం 50 శాతం సీట్లు రాష్ట్ర మెరిట్ కోటా కింద భర్తీ అవుతాయని చెప్పారు. మిగిలిన 50శాతం సీట్లను ప్రైవేట్ యాజమాన్యం ఉపయోగించు కోవచ్చ న్నారు. ప్రస్తుతం పీపీపీ విధానం అమలనేది రాష్ట్ర ప్రభుత్వాల చేతుల్లో ఉందని, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఈ విధానం ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతోందని చెప్పారు. లాభాపేక్ష లేని కంపెనీలకు మాత్రమే గతంలో వైద్య కళాశాలల ఏర్పాటుకు అనుమతి ఉండేదని, ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో ఈ నిబంధనను తొలగించారని అభిజిత్ సేథ్ చెప్పారు. కార్పొరేట్ కంపెనీలు సైతం పీపీపీ ద్వారా వైద్యకళాశాలలు ఏర్పాటు చేయవచ్చన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు కలిసి పని చేయడం వల్ల అందుబాటులో ఉన్న వనరుల వినియోగం జరుగుతుందని అభిజిత్ సేథ్ చెప్పారు.



## విశాఖలో ప్రజాదర్బార్

విశాఖలో మంత్రి నారా లోకేష్ ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు

6

కొత్తగా ల్యాండ్ పూలింగ్‌లో భూములిచ్చే

## రాజధాని రైతులకు రుణమాఫీ



- కౌలు పెంచేందుకు సీఎం అంగీకారం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- రెండో విడత భూ సమీకరణ ప్రారంభం

7

# పోలవరం కలను సాకారం చేస్తున్నాం

- అనుకున్న సమయాని కన్నా ముందే జాతికి అంకితం
- వృథా జలాలను సద్వినియోగం చేసుకుందాం
- నదుల అనుసంధానంతో తెలంగాణకూ లబ్ధి
- పోలవరం కుడి కాల్వ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు నీరు
- ఫిబ్రవరి 15 నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి
- వచ్చే ఏడాది మార్చి నాటికి పోలవరం పూర్తి అయ్యేలా చర్యలు
- 12 నెలల్లో ఆర్ అండ్ ఆర్ పనుల పూర్తికి యాక్షన్ ప్లాన్
- రాయలసీమ లిఫ్ట్ పేరుతో వైసీపీ రాజకీయం సిగ్గు చేటు
- సీమ రిజర్వాయర్లను నీళ్లతో నింపిన చరిత్ర మాది
- అనుమతుల్లేకుండా ఆరంభించారు.. అడ్డగోలుగా దోచేశారు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- పోలవరం నిర్మాణ పనుల పరిశీలన, పూర్తిస్థాయిలో సమీక్ష



అమరావతి(చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టును ఏదో ప్రాంతా నికి పరిమితమైన ప్రాజెక్టుగా చూడకూడదు.. ఈ ప్రాజెక్టు తెలుగు జాతికి నెర్వ్ సెంటర్ లాంటిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు సైట్ మొత్తం పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న టన్నెళ్లను.. డయాఫ్రం వాల్, ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులను పరిశీలించారు. ప్రాజెక్టు సైటులో అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ సందర్శించారు. నిర్మాణ పనులు ఎలా జరుగు తున్నాయోననే అంశాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించిన అనంతరం ముఖ్యమంత్రి ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధికారులకు, కాంట్రాక్టు సంస్థకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో వివిధ సూచనలు చేశారు. అనుకున్న సమయానికంటే ముందు గానే పోలవరం నిర్మాణ పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేసే లా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం సీఎం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. వీలైనంత త్వరగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం. గతంలోనే డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తై ఉంటే... రూ.440 కోట్లతోనే నిర్మాణం జరిగేది. ప్రాజెక్టు కూడా త్వరితగతిన పూర్తి అయ్యేది. 2019లో ప్రభుత్వం మారాక పోలవరం ప్రాజెక్టుకు చాలా నష్టం జరిగింది. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కూడా నాటి ప్రభుత్వం దానిని గుర్తించడానికి చాలా సమయం తీసుకుంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడా నికి ఆరేడేళ్లు జాప్యం అయింది. జాప్యం కావడం వల్ల ఖర్చులు పెరిగాయి. డయాఫ్రం వాల్ నిర్మాణానికి అదనంగా రూ.1000 కోట్ల భారం పడింది. వచ్చే ఫిబ్రవరి 15 నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేస్తాం. పోలవరం మెయిన్ డ్యాం దాదాపు పూర్తి అయింది. ఎంబాంక్‌మెంట్ పనులు ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈసీఆర్ఎఫ్ డ్యాం గ్యాప్-2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశిం చాం. ఇక పోలవరం ప్రాజెక్టులో ప్రధాన పనులను అన్నింటినీ వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకువస్తాం. వినియోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## పునరావాస పనులకు యాక్షన్ ప్లాన్..

పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులను 12 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. ఈ మేరకు యాక్షన్ ప్లాన్ పెట్టుకుని... దానికి అనుగుణంగా పనులు చేపడతారు. పునరా వాసం కోసం అవసరమైన భూ సేకరణ కూడా త్వరితగతిన చేపట్టాలని సూచించాం. పోలవరం ప్రాజెక్టు కేంద్రంగా అతిపెద్ద ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ఏర్పాటు చేయబోతున్నాం. పోలవరం కుడి, ఎడమ కాలువలు... టన్నెళ్ల ద్వారా కనెక్టివిటీ పెంచుతాం. ఎడమ కాలువ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసు కుంటున్నాం. విశాఖ వరకు పోలవరం నీళ్లను తీస్తుళ్తాం. విశాఖ, అనకాపల్లి జిల్లాలను సస్యశ్యామలం చేస్తాం. అలాగే పోలవరం కాలువల ద్వారా పారే గోదావరి జలాలతో దారి పొడుగునా ఉన్న మైనర్ ఇరిగేషన్, చెక్ డ్యాంలను నింపుతూ వెళ్తాం. ఇక పోలవరం కుడి కాల్వ ద్వారా గోదావరి జలాలను కొల్లేరు వరకు తీస్తుళ్లేలా ప్రణాళికలను సిద్దం చేస్తున్నాం. ఐదేళ్ల కాలంలో గత ప్రభుత్వం కేవలం 2 శాతం పనులు మాత్రమే పూర్తి చేసింది. 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం 72 శాతం పనులు పూర్తి చేసింది. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం గోదావరిలో ముంచేసింది... నిద్రలేని రాత్రులు గడిపా. అంతగా పోలవరం ప్రాజెక్టు నా మనస్సుకు దగ్గరగా ఉంది. పట్టిసీమ ప్రాజెక్టుపై విమర్శలు చేశారు. పట్టిసీమ లేకుంటే రాయలసీమకు నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు. నాటి ప్రభుత్వంలో పట్టిసీమను ఏడాదిలో పూర్తి చేయగలిగాం. కృష్ణా డెల్టాకు నీరు అందించగలిగాం. గోదా వరి నీళ్లను కృష్ణా డెల్టాకు తీసుకువెళ్లాం. అక్కడ నీటిని పొదుపు చేసి సీమకు కృష్ణా జలాలు వెళ్లేలా చేశాం. దీని వల్ల రాయల సీమకు నీటిని తరలించడం సాధ్యమైంది. రాయలసీమలో రిజర్వా యర్లు అన్నింటినీ నింపాం. ఉద్యాన రంగం అభివృద్ధి చెందు తోంది. పోలవరం పూర్తి కావాలి.. నదులు అనుసంధానం చేయా లి.. కరువు రహితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి... ఇది నా కల అని వివరించారు.

## ప్రజా ప్రయోజనాల విషయంలో రాజకీయాలు తగదు

2014-19 మధ్య కాలంలో ఇరిగేషన్ కోసం రూ. 65 వేల కోట్లు ఖర్చు పెట్టాం.. వైసీపీ కేవలం రూ.12 వేల కోట్లు ఖర్చు పెట్టింది. రాయలసీమలో 2014-19 మధ్య కాలంలో రూ. 12 వేల కోట్లు ఖర్చుపెట్టాం... వాళ్లు కేవలం రూ.2 వేల కోట్లు ఖర్చు పెట్టారు. ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తున్నారని ప్రతిపక్షంలో ఉండగా నేను పర్యటనలు చేస్తుంటే... నన్ను నాటి ప్రభుత్వం అరెస్ట్ చేసింది. పోలవరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం నలుమూ లలకు నీటిని అందించేలా ప్రణాళిక చేసుకోవచ్చు. సమర్థ నీటి నిర్వహణతో 368 టీఎంసీల నీళ్లు రాయలసీమ రిజర్వాయర్లల్లో ఉన్నాయి... చాలా సంతోషంగా ఉంది. ఒక పంటకు నీళ్లవ్వలేని నెల్లూరు జిల్లాలో రెండు పంటలకు నీరు ఇచ్చే పరిస్థితి వచ్చింది. రెండు రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయడం సరి కాదు. తెలంగాణలో దేవాదుల, కల్వకుర్తి, మాధ వరెడ్డి లిఫ్ట్ నేనే స్టార్ట్ చేశాను. కృష్ణా డెల్టా ఆధునీకరణతో 20 టీఎంసీల నీటిని పొదుపు చేసి...బీమా లిఫ్ట్ పూర్తి చేశాం. ఆర్డీఎస్‌కు నీళ్లు రాక పోతే.. జూరాల నుంచి లింక్ కెనాల్ ద్వారా మహ బూబ్‌నగర్ జిల్లాలో 40వేల ఎకరాలకు నీళ్లందిం చాం. గోదావరి పైనా తెలంగాణలో అలీసాగర్, గుత్ప ప్రాజెక్టులు చేపట్టాం. హైదరాబాద్ నగరానికి సాగర్ జలాలు అందించాం. తెలుగుజాతి కోసం హైదరా బాద్ నగరాన్ని అభివృద్ధి చేశాం. గోదావరిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. దేవాదుల ప్రాజెక్టు విస్తరించుకుంటే ఇబ్బంది లేదు. పోలవరం నీళ్లను మేం వాడు కుంటే అభ్యంతరం వ్యక్తం చేయడం సబబేనా? పోలవరం నీళ్లను వినియోగించుకుని కృష్ణా జలాలను పొదుపు చేసుకుం టున్నాం. ఈ పొదుపు చేసిన నీటిని సీమకు మళ్లిస్తున్నాం... అన్నీ కలిసి వస్తే అవసరమైతే తెలంగాణ కూడా నీళ్లు ఇవ్వవ చ్చు అని చంద్రబాబు వెల్లడించారు.

## అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమవుతుందా?

రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుపై కొందరు ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారు. ఓ అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందా.? రూ.3825 కోట్లను రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు మంజూరు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాయల సీమ లిఫ్ట్ ప్రాజక్టు పనులను ప్రారంభించారు. సరైన అనుమతు లు లేకుండా పనులు ప్రారంభించారని జరిమానా కూడా పడింది. ఆ పనులను ఆపేయాలని ఎన్జీటీ ఆదేశించింది. రూ.900 కోట్లు కాంట్రాక్టరుకు చెల్లించారు. అనుమతుల్లేని ప్రాజెక్టులు మొదలు పెట్టి రూ.2500కోట్లు చెల్లింపులు జరిపారు. విచ్చలవిడిగా, అడ్డగోలుగా పనులు చేశారు. మచ్చుమర్రి ప్రాజెక్టు ద్వారా సీమకు నీటిని తరలించే అవకాశం ఉన్నా... 34 టీఎంసీల నీటిని తరలిస్తామంటూ మరో ప్రాజెక్టు చేపట్టారు. వ్యవస్థలను ట్రాక్‌లో పెట్టే చేస్తే బురద జల్లుతున్నారు. హంద్రీ-నీవా ద్వారా అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చాం... కుప్పం వరకు నీళ్లు పారించాం. సీమలో ప్రాజెక్టులన్నింటికీ నీళ్లతో నింపాం. ఎప్పుడూ నీళ్లు చేరని బ్రహ్మం సాగర్ రిజర్వాయర్‌కూ నీళ్లను పంపించాం. నాపై బురద జల్లితే..వారికే నష్టం. దేశంలో నదు ల అనుసంధానం జరగాలనేది నా కోరిక. సముద్రంలోకి వృథాగా పోయే నీళ్లను వాడుకోగలిగితే.. మేలు జరుగుతుంది. తెలంగాణలో వరదలు వస్తే ఏపీని ముంచెత్తుతాయి. సముద్రం లోకి పోయే నీళ్లను వినియోగించుకుంటే ఆటో పైలెట్ విధానంలో అభివృద్ధి జరుగుతుంది. నా రాజకీయ జీవితంలో చాలా ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి.. పూర్తి చేశాను. ఏపీలో 90 శాతం ప్రాజెక్టులు తెలుగు దేశం చేపట్టినవే. కొంతమందికి ప్రాజెక్టులు అర్థం కావు... కానీ రాజకీయం మాత్రం చేస్తారు. తెలుగు జాతి అంతా ఒకటే. ఇచ్చి పుచ్చుకునే ధోరణితో వ్యవహరించాలని కోరారు. సీఎం చంద్రబాబు పోలవరం పర్యటనలో మంత్రులు నిమ్మల రామా నాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలన

## సీఎం చంద్రబాబు ఏరియల్ వ్యూ







ఏలూరు(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం పోలవరం ప్రాజెక్ట్‌లోని పలు విభాగాలలో పనుల ప్రగతిని పరిశీలించారు. బుధవారం ఉదయం పోలవరం చేరుకున్న ముఖ్యమంత్రి ముందుగా ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుంచి పనుల ప్రగతిని పరిశీలించారు. జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ సూపరింటెండెండింగ్ ఇంజనీర్‌రెడ్డి రామచంద్రరావు, తదితరులు ముఖ్యమంత్రికి ప్రాజెక్ట్ పనుల ప్రగతిని ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం అప్పర్ కాఫర్ డాం చేరుకుని అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం గ్యాప్-1, గ్యాప్ 2, ఈసీఆర్‌ఎఫ్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్, కుడి ప్రధాన కాలువ కనెక్టువిటీస్ చేరుకుని అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌లను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైబ్రో కంప్యాక్షన్ చేరుకుని అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.సీఎం వెంట జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్ధసారథి, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య(చంటి), మద్దిపాటి వెంకటరాజు,పత్సమట్ల ధర్మరాజు, కామినేని శ్రీనివాస్, సొంగా రోషన్ కుమార్, పితాని సత్యనారాయణ, ఏలూరు రేంజి ఐజీ జి.వి.జి.అశోక్‌కుమార్, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఏపీఏఎస్‌సీపీసీ చైర్మన్ పీతల సుజాత, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.














## ఫార్చ్యూన్-500 కంపెనీలకు

# తక్కువ ధరకు భూములిస్తే తప్పేంటి?

- పెద్ద కంపెనీలతో రాష్ట్రానికి పెట్టుబడులు
- యువతకు ఉద్యోగావకాశాలు రాకూడదా?
- సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాను
- ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకునే బాధ్యత ఉంది
- సాక్షిపై కేసులో న్యాయం తన వైపే ఉంది
- ఎర్రబస్సు రాని ఊరికి ఎయిర్‌పోర్టా అన్నారు
- భోగాపురంలో విమానం ల్యాండ్ అయింది
- చట్టబద్ధత వల్లే అమరావతిని తరలించలేకపోయారు
- ఆర్థిక ప్రాంతాలుగా అమరావతి, విశాఖ, తిరుపతి
- వాటిని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తా
- మీడియా సమావేశంలో మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం(చైతన్యరథం): తక్కువ ధరకు భూములిస్తే తప్పేంటి.. పెద్ద కంపెనీలతో రాష్ట్రానికి పెట్టుబడులు.. యువతకు ఉద్యోగా వకాశాలు వస్తాయని మంత్రి నారా లోకేష్ తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాను. ప్రజలు ఏ నమ్మకంతో గెలిపించారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకో వాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. సాక్షి పత్రికపై వేసిన పరువునష్టం కేసులో న్యాయం నా వైపు ఉంది, తప్పకుండా గెలుస్తానని తెలిపారు. తనపై సాక్షి పత్రిక ప్రచురించిన అసత్య కథనంపై పరువునష్టం కేసులో బుధవారం విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్‌కు లోకేష్ హాజరయ్యారు. క్రాస్ ఎగ్జామినేషన్ ముగిసిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2019లో ఆనాడు టీడీపీ ఓడిపోయినప్పుడు కుట్రపూరితంగా తప్పుడు వార్తలు రాసి, వ్యక్తిగతంగా నా పరువుకు భంగం కలిగించాలని నా ఫొటో పెట్టి, కింద క్యారికేచర్ పెట్టి అసత్య కథనం ప్రచురించారు. నేను విశాఖకు వచ్చినప్పుడు ఐదేళ్లలో ఎయిర్ పోర్ట్ లాంజ్‌లో స్నాక్స్‌కు రూ.25 లక్షలు ఖర్చు పెట్టానని రాశారు. 'చినబాబు చిరుతిండికి 25 లక్షలండి' అనే టైటిల్‌తో ఏకంగా నా ఫొటో పెట్టి ఆర్టికల్ రాశారు. ఆ రోజు నుంచే నేను సాక్షిపై పోరాటం మొదలుపెట్టాను. రాసేప్పుడు నిజానిజాలు నిర్ధారించుకోవాలి. ఆ రోజు ద వీక్ అనే మేగజైన్ కూడా ఆర్టికల్ రాసినప్పుడు నోటీసులు పంపాను. ఏ తేదీలు అయి తే ప్రచురించారో ఆ తేదీల్లో నేను విశాఖలో లేనని ఆధారాలతో సహా నిరూపించాను. అది తెలుసుకుని వారు రిజాయిండర్ వేసి, క్షమాపణలు కూడా కోరారని తెలిపారు.

### ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే బాధ్యత మనపై ఉంది

2014-19 మధ్య లేదా ఇప్పుడు నేను విశాఖకు వచ్చినప్పుడు ప్రభుత్వం నుంచి టికెట్ కూడా తీసుకోవడం లేదు, గెస్ట్ హౌస్‌లో కూడా నేను ఉండటం లేదు. నేను వినియోగించే రెండు వాహనా లు కూడా ప్రభుత్వ వాహనాలు కావు. వాటి డీజిల్ ఖర్చు కూడా నాదే. నేను తాగే వాటర్ బాటిల్, కాఫీ ఖర్చు కూడా నాదే. ఎయిర్ పోర్ట్ లాంజ్‌లో నాయకులతో ఐదు నిమిషాలు మాట్లాడాలంటే కాఫీ, కాఫీ పౌడర్, చివరకు మగ్గు కూడా నాదే. ఇది మా అమ్మ గారు నాకు నేర్పించిన సంస్కృతి. ప్రజాస్వామ్యంలో ఉన్నాం. ప్రజలు పవిత్రమైన బాధ్యత మనపై పెట్టారు. వారు ఏ నమ్మకంతో మనల్ని గెలిపించారో ఆ నమ్మకం నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఏ ఖర్చులు ఉన్నా కుటుంబపరంగా మేం భరిస్తాం. ఇంట్లో అమ్మ, బ్రాహ్మణి సంపాదిస్తే.. చంద్రబాబు, నేను ఖర్చుపెడుతున్నాం. తన క్రెడిట్ కార్డు బిల్లు కూడా బ్రాహ్మణి కడు తున్నారు. పారదర్శకంగా ఉండాలనే ఆలోచనతో మేం చేస్తున్నాం. నేను ఎప్పుడు విశాఖకు వచ్చినా టీడీపీ కార్యాలయంలోనే బస చేస్తున్నాను. కార్యకర్తలను కలిసిన తర్వాతనే ఏ కార్యక్రమానికైనా వెళ్లడం జరుగుతుందని తెలిపారు.

### ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చాను

క్రమశిక్షణ, పట్టుదలతో ప్రజలకు సేవ చేసేందుకు నేను రాజ కీయాల్లోకి వచ్చాను. అందుకే తప్పుడు వార్తలు రాసినప్పుడు నాకు చాలా బాధ కలిగింది. దీనిపై పోరాడాలని ఆనాడే నిర్ణయించు కున్నా. రెండు కాదు, ఐదు కాదు.. మరో ఏడాది గడిచినా న్యాయం నావైపు ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. నేను గెలుస్తానని కూడా నమ్ముతున్నాను. నేను ఏనాడూ తప్పు చేయలేదు, చేయను, చేయబోను. సాక్షిపై పరువునష్టం కేసులో నా ఎగ్జామినేషన్ ఈ రోజుతో పూర్తయింది. ఈ సారి వైజాగ్ వచ్చినప్పుడు వేరే కంపెనీల కోసం వస్తాను.

### విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల్లో నడవాలని కోరుకుంటున్నాం

విశాఖ ఎకనమిక్ రీజియన్ కోసం స్టీల్ ప్లాంట్ భూములు తీసుకుంటున్నామనేదే ఆరోపణ మాత్రమే. దీనిపై ప్రభుత్వం నుంచి ఎవరూ ప్రకటన చేయలేదు. విశాఖ స్టీల్ కోసం రూ.14 వేల కోట్లు ఖర్చుచేయడం జరిగింది. మూడో బాయిలర్ కూడా మేం యాక్టివేట్ చేశాం. ఫుల్ ప్రొడక్షన్ కు మేం తీసుకువచ్చాం. గతంలో కూడా ఇదే పరిస్థితి వస్తే వాజ్‌పేయి, చంద్రబాబు గారు కలిసి విశాఖ ఉక్కును కాపాడారు. ఈ రోజు మోదీ, చంద్రబాబు కలిసి విశాఖ ఉక్కును కాపాడుతున్నారు. అపోహలు అవసరం లేదు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగదు, జరగనివ్వం. కానీ విశాఖ ఉక్కు ప్రాఫిట్‌లో నడవాలని మేం అందరం కోరుకుం టున్నాం. పదేపదే బెయిల్ అవుట్‌లు ఇవ్వడం కరెక్ట్ కాదు. ప్రాఫిట్‌లో నడవాలి. ఇందుకు అందరూ సహకరించాలి. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన భూమిని ఇతర అవసరాలకు డైవర్ట్ చేయాలనే ఆలోచన ఎన్డీయే ప్రభుత్వానికి లేదు. సీపీఎం సోదరులకు స్క్రిప్ట్ ఎక్కడి నుంచి వచ్చిందో వారే దానికి సమా ధానం చెబితే బాగుంటుందని వ్యాఖ్యానించారు.

### ఎర్రబస్సు రాని ఊరికి ఎయిర్‌పోర్టా అన్నారు..

భోగాపురం ఎయిర్ పోర్ట్ విషయంలో క్రెడిట్ కోసం ఇక్కడ మేం ఎవరం పోరాడటం లేదు. పనిచేసేందుకు, ప్రజలకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేందుకు మేం అహర్నిశలు కష్టపడు తు న్నాం. ఇదే జగన్‌రెడ్డి ఆనాడు ఏం చెప్పారో గుర్తుచేసుకోవాలి. ఎర్రబస్సు రాని ఊరికి ఎయిర్ పోర్ట్ అవసరమా అని జగన్‌రెడ్డి ఆనాడు అన్నారా, లేదా? ఇందుకు సంబంధించిన వీడియోను అందరూ చూశారు. ఆనాడు జీఎంఆర్‌కు సుమారు 2600 ఎకరాలు కూటమి ప్రభుత్వం అందజేసింది. నన్నడిగితే అది ఇంకా తక్కువ. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్‌కు 5 వేల ఎకరాలు ఇచ్చారు. ఆనాడు ఇదే పెద్దమనుషులు ఎయిర్ పోర్ట్‌కు 5 వేల ఎకరాలు అవసరమా అని ప్రశ్నించారు. ఈ రోజు బెంగళూరు పరిస్థితి మనం చూస్తున్నాం. ఒక విజన్ తో చంద్రబాబు గారు ఆనాడు చేశారు. జగన్మోహన్ రెడ్డి జీఎంఆర్‌కు ఇచ్చిన భూమి కూడా వెనక్కి తీసుకున్నారు. సుమారు 600 ఎకరాలు వెనక్కి తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ భూమిని తిరిగి వెనక్కి ఇచ్చాం. ఎయిర్‌పోర్ట్ అంటే లార్జర్ ఎకో సిస్టమ్ అవసరం. ఎంఆర్, ఇంజన్ మెయింటెనెన్స్, అండర్ బాడీ మెయింటెనెన్స్, పెయింట్ షాప్ లాంటి ఎకో సిస్టమ్ అవసరం. ఇవన్నీ ఏర్పాటుచేస్తేనే మన పిల్లలకు ఉద్యోగాలు కల్పించగలం. అశోక్‌గజపతిరాజు దయవల్ల మాన్సాస్‌తో ఒప్పందం చేసుకుని వరల్డ్ క్లాస్ ఏవియేషన్ సిటీని జీఎంఆర్ అభివృద్ధి చేస్తోంది. క్రెడిట్ కావాలంటే వైసీపీ తీసుకోవచ్చు. అది నో ఇష్యూ. దాంతో పాటు పీపీఏల రద్దు, అమరరాజా కంపెనీని ఏపీ నుంచి తరి మేసింది, ఆనాడు లేబర్, పొల్యూషన్ అంటూ అనేక కంపెనీ లను తరిమేసింది, పల్లా శ్రీనివాసరావు కమర్షియల్ కాంప్లెక్స్ కు అన్ని అనుమతులు ఉన్నా పగలగొట్టిన క్రెడిట్ కూడా తీసుకోవచ్చు.

### రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తాం

రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయా ల్సిన అవసరం ఉంది. ఇండియన్ ఉమెన్ క్రికెట్ టీమ్‌ను అందరికంటే ముందు నేను కలిశాను. మిథాలీరాజ్‌ను ఏసీఏ అడ్వైజర్‌గా నియమించాం. 'షీ ప్లేస్ అనే కార్యక్రమాన్ని రూపొందించాం. ఇదో నిరంతర ప్రక్రియ. క్రీడల కోసం ఆస్ట్రేలియాలో గ్రిఫిట్ అనే యూనివర్సిటీ ఉంది. ఇక్కడున్న యూనివర్సిటీలతో గ్రిఫిట్ యూనివర్సిటీని అనుసంధానించి ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తాం.

### రెండు, మూడు నెలల్లో డేటా సెంటర్ పనులు

మధురవాడలో డేటా సెంటర్ పనులు రెండు, మూడు నెలల్లో ప్రారంభమవుతాయి. భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు రోడ్డు కనెక్టివిటీని అభివృద్ధి చేయడం జరుగుతోంది. శంషాబాద్ ఎయి ర్ పోర్ట్ నిర్మాణం పూర్తి అయినప్పుడు రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తికాలేదు. అలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తాం. ఇది నిరంతర ప్రక్రియ. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌ను ట్రిలి యన్ డాలర్ ఎకానమీగా మార్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. వైసీపీ హయాంలోనే 108 వాహనాలు మూతపడ్డాయి తప్ప కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కటి కూడా మూసివేయలేదు.

### చట్టబద్ధత వల్లే రాజధాని తరలించలేకపోయింది

చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధాని అమరా వతిని తరలించలేకపోయింది. ఆనాడు ముందు చూపుతో చంద్రబాబు భూముల విషయంలో రైతుల పక్షన అగ్రిమెంట్ చేశారు. అందుకే రాజధానిని తరలించలేకపోయారు. ఈ రోజు అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అమరావ తిలో కూడా అద్భుతమైన ఎయిర్‌పోర్ట్ చాలా అవసరం. అందుకే భూములు తీసుకుని మౌలిక సదుపాయాలు, స్పోర్ట్స్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.

### ఫార్చ్యూన్-500 కంపెనీలకు భూమి ఇస్తామంటే తప్పేంటి?

99 పైసలకే భూములు ఇస్తే తప్పేంటి. ఫార్చ్యూన్-500 కంపెనీలకు 99 పైసలకే మొత్తం భూమి ఇస్తాం. తప్పేంటి? ఉద్యోగాలు కల్పించేందుకే మేం ఇక్కడ ఉన్నాం. ఐదేళ్లలో వైసీపీ చేయలేనిది మేం 18 నెలల్లో చేశాం. ఇన్సెంటివ్స్‌తో పాటు భూములు కూడా తక్కువ ధరకు ఇచ్చాం కాబట్టే కాగ్నిజెంట్, టీసీఎస్, గూగుల్ వంటి సంస్థలు రాష్ట్రానికి వచ్చాయి. దేశంలో మిగతా రాష్ట్రాలతో పోలిస్తే పెట్టుబడుల్లో ఏపీ నెం.1 స్థానంలో ఉంది. 25 శాతం పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని-అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు పెట్టుబడులు తీసుకువస్తున్నాం. క్లస్టర్ విధానంలో మేం ముందుకు వెళుతున్నాం.

### మహిళలను కించపరిస్తే సహించేది లేదు

మాకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే వైఎస్ భారతిపై పరుష వ్యాఖ్యలు చేసిన మా కార్యకర్తపై చర్యలు తీసుకున్నాం. అతను జైలుకు వెళ్లాడు. వైసీపీ ఐదేళ్ల పాటు నాపైన, మా కుటుంబంపైనా

- (మిగతా వివరాలు 5లో)

# సీఎం చంద్రబాబును కలిసిన నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్

అమరావతి(చైతన్యరథం): నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ అభిజత్ చంద్ర కాంత్ సేత్ ముఖ్యమంత్రి చంద్రబాబును క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ కూడా ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.



# హోంమంత్రి అమిత్‌షాతో చంద్రబాబు భేటీ

- అమరావతికి చట్టబద్ధత కల్పించండి
- జీ రామ్ జీలో సాయం అందించండి
- ఆర్థిక వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను సీఎం చంద్రబాబు నాయుడు కోరారు. బుధవారం పోలవరం పర్యటన ముగించుకుని ఢిల్లీ వెళ్లిన ఆయన కేంద్ర హోంమంత్రితో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించారు. అమరావతికి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని సీఎం కోరారు. దీని వల్ల రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగడంతో పాటు రాష్ట్ర ప్రజల ఆశ నెరవేర్చినట్టు అవుతుందని చెప్పారు. అలాగే ఇటీవల ఉపాధి హామీ పథకం స్థానంలో తెచ్చిన జీ రామ్ జీ పథకంలోని కొన్ని అంశాల నుంచి రాష్ట్రానికి వెసులుబాటు కల్పించాలని ముఖ్యమం త్రి కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాను 60:40 నిష్పత్తికి మార్చడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఏపీపై ప్రతి కూల ప్రభావం చూపుతుందని అమిత్ షాకు సీఎం వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయ ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆర్థికంగా కుదేలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు కేంద్రం ఇప్పటికే సహకరిస్తోందని.. ఇదే తరహా సహకారాన్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# అప్పలనాయుడు కుటుంబానికి లోకేష్ పరామర్శ



విశాఖపట్నం(చైతన్యరథం): ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీడీపీ నేత, రాష్ట్ర నాగవంశం అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు కుటుంబాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ఈ మేరకు విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలోని వారి నివాసానికి మంత్రి వెళ్లారు. అప్పల నాయుడు చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం అప్పలనాయుడు సతీమణి, జీవీఎంసీ రెండో వార్డు కార్పోరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అయిన గాడు చిన్నికుమారి లక్ష్మతో పాటు కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పా రు. భవిష్యత్‌లో కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు.



# రాజానగరంలో జూపార్కు ఏర్పాటుకు ప్రతిపాదన

- కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉంది
- సాధ్యాసాధ్యాల పరిశీలన తర్వాత కార్యాచరణ
- పర్యాటక అభివృద్ధికి ఈ ప్రాంతం అనుకూలం
- ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి వెల్లడి
- కేంద్ర బృందం సభ్యులతో స్థల పరిశీలన



రాజమండ్రి(చైతన్యరథం): ప్రకృతి ప్రేమికులు, పర్యాటకు లను విశేషంగా ఆకట్టుకునేలా రాజానగరంలో జూపార్కు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. బుధవారం రాజానగరం మండల పరిధిలోని దివాన్ చెరువులో ఉన్న అటవీ భూమిని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి నేతృత్వంలో ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో పరి శీలించారు. ఈ సందర్భంగా పురంధరేశ్వరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఈ ప్రతిపాదనకు సానుకూల స్పందన లభించిందని, సాధ్యాసాధ్యాల పరిశీలన అనంతరం త్వరలో కార్యాచరణ రూపకల్పన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రాంత భౌగోళిక పరిస్థితులు, అటవీ విస్తీర్ణం, పర్యావరణ అను కూలతలపై కేంద్ర పరిశీలన కోసం వచ్చిన సభ్యులతో క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేయడం జరిగిందని తెలిపారు. ప్రకృతి పర్యాటక అభివృద్ధికి ఈ ప్రాంతం అన్ని విధాలా అనుకూలమని తెలిపారు. ప్రస్తుతం రాజానగరంలో సుమారు 311 హెక్టార్ల రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా ఉందని, అందులో 250 హెక్టార్ల భూమిని జూపార్కు కోసం వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఈ ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ దృష్టికి తీసుళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి సాధ్యాసాధ్యాల పరిశీలన కోసం ఆఫీసర్ బెన్ నేతృత్వంలోని బృందాన్ని రాజానగరానికి పంపినట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం జూపార్కు ఏర్పాటుకు ఈ ప్రదేశం అనుకూలమని బృందం నిర్ధారించినట్లు తెలిపారు. జంతువులు, పక్షులను బంధించినట్లు కాకుండా సహజ వాతా వరణంలోనే సందర్శకులు వీక్షంచేలా సరికొత్త విధానంలో జూ పార్కును అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. అన్ని అనుకూలిస్తే రాజానగరానికి త్వరలో జూపార్కు రానుందని, ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రభు త్వం ముందుకు సాగుతోందని ఎంపీ పేర్కొన్నారు. ఈ పర్యట నలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, సెంట్రల్ జూ అథారిటీ సభ్య కార్యదర్శి క్లెమెంట్ బెన్, వన్యప్రాణి, ప్రాజెక్ట్ ఎలిఫెంట్, ఫారెస్ట్ ప్రొటెక్షన్, రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సీజేఎకు చెందిన అజయ్, డీఎఫ్ఓ రాజమహేంద్రవరం బి.ప్రభాకరరావు, రాష్ట్ర సిల్వి కల్చరిస్ట్ ఆర్.శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ దావీద్‌రాజు, పద్మావతి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లత, ఎఫ్‌బీఓ రంగారావు అటవీ అధికారులు పాల్గొన్నారు.

## ఫార్చ్యూన్-500 కంపెనీలకు

# తక్కువ ధరకు భూములిస్తే తప్పేంటి?

*(4వ పేజీ తరువాయి)*

సోషల్ మీడియాలో బురద జల్లారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మహిళను కించపరిస్తే ఎంత ఇబ్బంది పడతారో నేను కళ్లారా చూశా. అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాకు రావాలంటే ఒక వయస్సు అనేది ఉంటుంది. అది పాటించడం లేదు. అవన్నీ మేం చర్చిస్తున్నాం.

### జగన్‌రెడ్డి హయాంలోనే సీమ ఎత్తిపోతలపై స్టే

సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాజకీయ లబ్ధి పొందేందుకు కొంతమంది వివాదం చేస్తున్నారు. 2020లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పుడే రాయలసీమ ఎత్తిపోతల పథకంపై స్టే వచ్చింది. గోదావరి జలాలు తెలంగాణ భూభాగం దాటి ఏపీలోకి ప్రవేశించిన తర్వాతనే ఆ నీటిని లిఫ్ట్ చేసి రాయలసీమకు తరలించాలనేది విజన్. తెలంగాణ ప్రాజెక్టులకు చిల్లు ఎవరూ పెట్టడం లేదు. వరదలు వచ్చినప్పుడు వేలాది టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయి. ఒక్క టీఎంసీ కోసం రాష్ట్రాల మధ్య యుద్ధాలు జరిగాయి. అలాం టిది వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయి. ఆ నీటిని లిఫ్ట్ చేసి రాయలసీమకు తీసుకెళ్లాలనేది మా ఆలోచన. శాసనసభ సాక్షిగా పట్టిసీమ దండగ అన్న వ్యక్తి ఐదేళ్లు పాటు ఆపరేట్ చేశారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఆందోళన వద్దు

ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థులు ఆందోళనకు గురికావద్దు. విద్యార్థులకు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఎలాంటి సంబంధం లేదు. వారు హాయిగా వెళ్లి చదువుకోవచ్చు. మేం కాలేజీ అకౌంట్లకే నేరుగా నగదు జమచేస్తున్నాం. 2024 తర్వాత ఇప్పటికే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సగం చెల్లించాం. మిగతా బకాయిలు కూడా మరో రెండు నెలల్లో చెల్లిస్తాం. పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్నే మేం పాటిస్తున్నాం. ఎన్టీఆర్ వైద్యసేవ విషయంలో కూడా ఎన్నడూ లేని విధంగా మేం అన్నీ చెల్లిస్తూనే వస్తున్నాం. ఒక నెల అటూ ఇటూ కావచ్చు తప్ప ఎప్పటికప్పుడు చెల్లిస్తూనే ఉన్నాం. దీనిని స్ట్రీమ్ లైన్ చేసేందుకు ఇన్సూరెన్స్ మోడల్‌లో వెళ్లాలని నిర్ణయం తీసుకున్నాం.

### అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ నినాదం

ఆర్థిక రాజధాని విశాఖపట్నం. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నాడు, నేడు, ఎప్పుడూ అదే మా నినాదం. దానికి కట్టుబడి ఉన్నాం. అందుకే పెద్దఎత్తున పెట్టుబడులు ఇక్కడకు వస్తున్నాయి. క్లస్టర్ బేస్ డెవలప్‌మెంట్ మా విధానం. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తున్నాం. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలనేది కూటమి ప్రభుత్వ నినాదం. అమరావతి, విశాఖ, తిరుపతి ఎకనామిక్ రీజియన్ లను సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యత మేం తీసుకుంటాం. టాప్-100 ఐటీ కంపెనీలను విశాఖకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. చేసి చూపిస్తాం.

### శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం

చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదు. ఆ మేరకు మేం ప్రజలకు హామీ ఇచ్చాం. హామీ మేరకు ప్రజలు మమ్మల్ని గెలిపించారు. దానిని అమలుచేయాల్సిన బాధ్యత మాపై ఉంది. మహిళలను గౌరవించేలా కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్‌లో మార్పులు చేస్తున్నాం. అత్యాచారాలు, దాడులకు పాల్పడినా, మహిళలను కించపరిచినా వదిలిపెట్టేది లేదు. రాష్ట్రవ్యాప్తంగా రౌడీషీటర్లను ఊరేగిస్తున్నాం. గంజాయి స్మగ్లర్లను కూడా హెచ్చరిస్తున్నా. మేం ఎవరినీ వదిలిపెట్టేది లేదు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం.

### అర్హులందరికీ పెన్షన్లు అందించాలనే లక్ష్యం పెట్టుకున్నాం

అర్హులందరికీ పెన్షన్లు అందించాలనే లక్ష్యం పెట్టుకున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా వృద్ధాప్య పెన్షన్ రూ.4 వేలు, వికలాంగ పెన్షన్ రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు చెల్లిస్తున్నాం. విద్యారంగంలో ఇప్పటికే సంస్కరణలు తీసుకువచ్చాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషిచేస్తున్నాం. నిడమర్రు పాఠశాలను సొంత నిధులతో అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నానని చెప్పారు.

# విశాఖలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్

- 80వ రోజు ప్రజల నుంచి అర్జీల స్వీకరణ
- ప్రతిఒక్కరికీ అండగా ఉంటామని హామీ

విశాఖపట్నం(చైతన్యరథం): నగరంలోని టీడీపీ కార్యాలయం లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 80వ రోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. మంత్రి లోకేష్‌ను కలిసేందుకు విశాఖ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలి వచ్చారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేష్ వారి నుంచి అర్జీలు స్వీకరించారు. విశాఖ 83వ డివిజన్ పరిధిలోని ఏఎంసీ కాలనీలో 192 కుటుంబాలకు రెండు దశాబ్దాల క్రితం ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన అపార్ట్‌మెంట్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, ఇళ్లు తిరిగి నిర్మించి తమను ఆదుకోవాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. తలసేమియా వ్యాధిగ్రస్థుల పిల్లల కోసం విశాఖలో కేర్ సెంటర్ నిర్మాణానికి స్థలం కేటాయింపుతో పాటు తగిన నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని విశాఖ కారుణ్య స్వచ్ఛాంధ్ర సేవా సంస్థ ప్రతినిధులు కోరారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం ముషిడిపల్లిలో యాదవ సామాజిక వర్గానికి ఇళ్ల స్థలాలు కేటాయింపుతో పాటు కమ్యూనిటీ భవనం నిర్మించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ఆధారం లేని తనకు కార్యకర్తల సంక్షమ నిధి ద్వారా



ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని విశాఖ మద్దిలపాలెం కేఆర్‌ఎమ్ కాలనీకి చెందిన వెంపాడ స్తుతయ్య విజ్ఞప్తి చేశారు. వారసత్వంగా సంక్రమించిన భూమి మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేయగా వీఆర్వో తిరస్కరించా రని, విచారించి తగిన చర్యలు తీసుకోవాలని అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలం రామయోగి అగ్రహారానికి చెందిన నాగిరెడ్డి గొంగలయ్య కోరారు. అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కా రానికి కృషిచేస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు.



















# మిర్చి ధరల స్థిరీకరణకు ముందస్తు చర్యలు



- క్లస్టర్ విధానం తీసుకొచ్చేందుకు ప్రణాళిక
- కోల్డ్ స్టోరేజీలలో నిల్వ సరుకుకు రుణాలు
- ఈ-క్రాప్ 100 శాతం అమలుకు చర్యలు
- సమీక్షలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

గుంటూరు(చైతన్యరథం): మిర్చి ధరల విషయంలో గతేడా ది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గుంటూరు వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో మిర్చి ధరలపై సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు. గతేడాది ధరలు అధికంగా ఉండటంతో రైతులు విపరీతంగా మిర్చి సాగు చేశారని, దాని ప్రభావంతో మార్కెట్లో సమస్యలు ఏర్పడ్డాయని వివరించారు. ఎంత విస్తీర్ణంలో మిర్చి సాగు చేస్తే ధరలు నిల కడగా ఉంటాయో రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్య మంత్రి స్పష్టంగా సూచించారని మంత్రి తెలిపారు. గత ఏడాది క్వింటాల్‌కు రూ.11,750 మద్దతు ధర ఉందని చెప్పారు.

ఈ ఏడాది 44 శాతం వరకు ఉత్పాదకత తగ్గిందన్నారు. క్రయ విక్రయాలకు అనుకూల వాతావరణం ఏర్పాటుకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గత ఏడాది 1.96 లక్షల ఎకరాలలో పండించడం జరిగిందని, ఈ ఏడాది 1.06 లక్షల ఎకరాలలో పండించడం జరిగిందని వివరించారు. డిసెంబర్ నుండి జూన్ వరకు పంట మార్కెట్‌కు వస్తుందని తెలిపారు. 13.88 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం ఉందన్నారు. గత ఏడాది 6.62 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాద కత ఉండగా, ఈ ఏడాది 5.39 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదకత ఉందని చెప్పారు. సీజన్‌లో 45 వేల నుంచి 55 వేల బస్తాలు మొత్తంగా లక్ష బస్తాలు వస్తాయని తెలిపారు. తేజ రకం మినహా మిగిలిన రకాలకు ధరలు ఆశాజనకంగా ఉంద న్నారు. మార్కెట్ ఫీజు రూ.85.37 కోట్లు వసూలైందని తెలి పారు. కొంతమంది రైతులు మిర్చి నుంచి మొక్కజొన్న సాగుకు మళ్లారని తెలిపారు. రైతులు పండించే పంటకు సరైన ధరలు రాక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించి ధరలను బట్టి పంటలను పండించేలా ఒక క్లస్టర్ విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారని తెలిపారు. వీటిపై రైతులకు పూర్తి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

### కోల్డ్ స్టోరేజ్‌లో ఉన్న మిర్చికి రుణాలు

ఈ ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ ఉంచిన మిర్చికి రుణాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా మిర్చి మార్కెట్ యార్డులకు వస్తోందని, స్థానిక రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా లావా దేవీలపై పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. మిర్చి సాగు చేసిన రైతుల వివరాలను పూర్తిగా రికార్డు చేస్తున్నామని, నూటికి నూరుశాతం ఈక్రాప్ నమోదు జరుగుతోందని స్పష్టం చేశారు. కంప్యూటర్ వెయిట్ మిషన్‌లు ప్రస్తుతం 100 మాత్రమే అందు బాటులో ఉన్నాయని వాటి సంఖ్య పెంచేలా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రైతులకు తప్పనిసరిగా రశీదులు అందజేయాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రవాణాకు ధర నిర్ణయించడం జరుగు తుందని, అంతకంటే తక్కువ ధరకు వచ్చిన వారిని అడ్డుకోవ ద్దని కోరారు. కోల్డ్ స్టోరేజ్‌లలో ఉన్న సరుకు కూడా మిర్చి యార్డుకు రావాలని స్పష్టం చేశారు.

### మిర్చి యార్డ్‌లో రైతులకు సౌకర్యాలు

మిర్చి మార్కెట్ యార్డుల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి కోసం బెడ్ షీట్స్ తదితర తదితర వసతులు కల్పించాలని, ఈసారి సీజన్ ముం దుగానే రావడం వల్ల రైతులకు అన్నదాన కార్యక్రమం ముం దస్తుగానే మొదలు పెట్టేందుకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రైతులకు మేలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఎం.విజయసునీత, శాసన సభ్యులు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, డీసీసీబీ చైర్మన్ హరిబా బు, ఎగుమతిదారులు, రైతులు, కొనుగోలుదారులు, కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా ల్యాండ్ పూలింగ్‌లో భూములిచ్చే

# రాజధాని రైతులకు రుణమాఫీ

- కౌలు పెంచేందుకు సీఎం అంగీకారం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- రెండో విడత భూ సమీకరణ ప్రారంభం



అమరావతి(చైతన్యరథం): రాజధానిలో కొత్తగా ల్యాండ్ పూలింగ్‌కు భూములిచ్చే రైతు కుటుంబాలకు లక్షన్నర వరకూ రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగూరు నారాయణ ప్రకటించా రు. రూ.500 కోట్ల మేర భారం పడుతున్నప్పటికీ సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. దీంతో పాటు భూములిచ్చే రైతులకు ప్రస్తుతం మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కౌలు రేట్లు పెంచేందుకు కూడా సీఎం సూత్ర ప్రాయంగా అంగీకరించారని చెప్పారు.

రైతుల తరపున సీఎం చంద్రబాబుకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. అమరావతి విస్తరణలో భాగంగా కొత్తగా చేపట్టే ప్రాజెక్ట్‌లకు ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను మంత్రి ప్రారంభించారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, రైల్వే లైన్, రైల్వే ట్రాక్ కోసం అమరావతి, తుళ్లూరు మండలాల్లోని 7 రెవెన్యూ గ్రామాల్లో మొత్తం 16,666.57 ఎకరాల భూమిని భూసమీకరణ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. బుధవారం ఉదయం గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వడ్డమానులో స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమా ర్‌తో కలిసి ల్యాండ్ పూలింగ్ కాంపిటెంట్ అథారిటీ కార్యాల యాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను మంత్రి ప్రారంభించారు. గ్రామంలోని రైతులతో సమావేశం ఏర్పాటుచేసి వారి వద్ద నుంచి అంగీకార పత్రాలను తీసుకున్నారు మంత్రి.రైతులు మైనేని సత్యనారాయణ 4.01 ఎకరాలు, వడ్లమూడి శ్రీలక్ష్మి 4.22 ఎకరాలు, సాయి తరుణ్ 1.75 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చేందుకు తమ అంగీకారం తెలుపుతూ ఫారం -1ను అందజేశారు. వడ్డమానులో 1768.01 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటామన్నారు. గతంలో మాస్టర్ ప్లాన్ రూపకల్పన తో పాటు ఇతర కారణాలతో పనులు ప్రారంభం ఆలస్యం అయిం దన్నారు..ఎన్నికలకు కేవలం ఏడాదిననర ముందు మాత్రమే పనులు ప్రారంభం కావడంతో పనులు పూర్తి కాలేదన్నారు. అయి తే గత ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని..కానీ ప్రస్తుతం అమరావతి పనులన్నీ వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాజధానిలో ప్రస్తుతం 55 వేల కోట్ల విలువైన పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. 4026 నివాసాలతో పాటు రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన వేగంగా జరుగు తుందని మంత్రి చెప్పారు. మూడేళ్లలోగా నిర్మాణ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఒకరిద్దరు రైతులు తమ అభిప్రాయాలను వివరించారు. రిటర్నబుల్ ప్లాట్లను త్వరిత గతిన అభివృద్ధి చేయాలని కోరగా దీనికి మంత్రి అంగీకరించారు..రైతులకిచ్చిన ప్లాట్లలో ముందుగా రెండు వరుసల రోడ్లు నిర్మాణం చేస్తామని....దీని ద్వారా రైతులు తమ ప్లాట్ల క్రయవిక్రయాలు చేసుకోవచ్చని చెప్పారు.

### 400 ఎకరాలు ఇచ్చేందుకు అంగీకారం

ఇక బుధవారం మధ్యాహ్నం అమరావతి మండలం ఎంద్రాయి లో స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌తో కలిసి ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో పాటు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో పాటు పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యారు. గ్రామంలో మొత్తం 1925 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ కోసం తీసుకోవలసి ఉండగా మొదటిరోజే సుమారు 400 ఎకరాల భూమిని పూలింగ్ లో ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతూ ఫారం -1 ను మంత్రి నారాయణకు రైతులు అందజేశారు. ఒకేసారి ఇంత పెద్దఎత్తున భూమి ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడంపై మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఎంద్రాయిలో ఇంటర్నేషనల్ స్పోర్ట్ సిటీ నిర్మాణం చేస్తున్నామని..భూములు ఇచ్చిన మూడు నెలల్లోనే మాస్టర్ ప్లాన్ పూర్తి చేసి ఏడాదిలోగా ఎంద్రాయి ప్రాం తంలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖచ్చితంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# భూ మాతను రక్షంచుకుంటూ ఆదాయం పెంచాలి

- ఉద్యాన సాగులో వైవిధ్యమే రక్షణ కవచం
- విభిన్న పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలి
- 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళిక అమలుకు చర్యలు
- అటవీ, ఉద్యాన శాఖ సమీక్షలో పవన్‌కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): భూ మాతను రక్షంచుకుంటూ రైతుల ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలని ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. పండ్ల తోటల్లో విభిన్న జాతుల మొక్కలు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచడంతోపాటు వాతావరణాన్ని రక్షంచుకోవచ్చని తెలిపారు. బుధవారం వెలగపూ డిల సచివాలయంలో 50 శాతం గ్రీన్ కవర్ ప్రణాళికలపై అటవీ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ అంశాలపై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చర్యల్లో భాగంగా ఈ సమావేశం జరిగింది. గ్రీన్ కవర్ పెంపులో ఉద్యాన శాఖ పాత్ర, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. "గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధన అంశాలను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కుంది. అందుకోసం అన్ని ప్రభుత్వ రంగ శాఖలు అటవీ శాఖతో సమన్వయంతో ముందుకు వెళ్లాలి. గ్రీన్ కవర్ ఏర్పాటులో ఉద్యా నవన శాఖ పాత్ర కీలకం. ఉద్యాన పంటల సాగులో వైవిధ్యం తీసుకురావడం ద్వారా అటు రైతుకీ, ఇటు భూమికీ ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలి. ఒకే పంటలో వివిధ రకాల జాతుల మొక్కలు అంతర పంటలుగా సాగు చేసే విధంగా రైతులను ప్రోత్స హించాలి. సింథటిక్ మందుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించాలి. తద్వారా భూమికి చేవ పెరుగుతుంది..జీవవైవిధ్యాన్ని రక్షంచుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యా న శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, రైతు సాధికారిత సంస్థ ఎగ్జికూటివ్ డైరెక్టర్ విజయ్‌కుమార్, నాచురల్ ఫార్మింగ్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు, పీసీసీఎఫ్ పి.వి. చలపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు వ్యక్తిగత ప్రమాద బీమా

- వారి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- ఉద్యోగి కుటుంబానికి కోటి చెక్కు అందజేత



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర సచివాలయం ఆర్థిక శాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసరుగా విధులు నిర్వర్తిస్తున్న ఎన్.కుసు మ కరుణకుమారి గత సంవత్సరం మే 3న రోడ్డు ప్రమాదంలో అకాల మృతిచెందగా ఉద్యోగి కుటుంబసభ్యులకు వ్యక్తిగత ప్రమాద బీమా పథకం కింద రూ.కోటి బీమా సొమ్ము చెక్కును ఆర్థిక శాఖ మం త్రి పయ్యావుల కేశవ్ అందజేశారు. బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఎస్బీఐ అధికారులతో జరిగిన సమావేశంలో చెక్కును అందజేసి ప్రభుత్వం తరపున వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. కొవిడ్ సమయంలో పలు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఏడాదికి సగటున 150 మంది వరకూ మరణించడం తమ ప్రభు త్వం గుర్తించిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అన్ని రకాల లబ్ధి చేకూర్చినప్పటికీ, ప్రైవేటు రంగ పరంగా కూడా మరింత లబ్ధిని చేకూర్చితే బాగుంటుందనే విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఫలితంగా రాష్ట్ర ప్రభు త్వ ఉద్యోగులు అందరికీ వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని వర్తిం పచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఉద్యోగుల సమగ్ర జీత ప్యాకేజీపై గత ఏడాది మార్చి మాసంలో ఎస్బీఐ, యూబీఐ, యాక్సిస్, ఇండియన్ తదితర బ్యాంకులతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ బ్యాంకులకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను అన్నింటినీ అందజేస్తూ వారి ఖాతాలను అన్నింటినీ శాలరీ ఖాతాలుగా ఆటోమేటిక్‌గా మార్చడం జరిగిందని వివరించారు. ఉద్యోగుల వ్యక్తిగత ప్రమాద బీమా పథకంపై గత ఏడాది మార్చిలో బ్యాంకులతో ఒప్పందం కుదుర్చుకున్న రెండు మాసాల్లోనే ఆర్థిక శాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసరుగా విధులు నిర్వర్తిస్తున్న ఎన్. కుసుమ కరుణకుమారి రోడ్డు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమన్నారు. బ్యాంకు లతో చేసుకున్న ఒప్పందం ఫలితంగా తొలి వ్యక్తిగత ప్రమాద బీమా పథకం కింద బీమా సొమ్మును కుటుంబసభ్యులు పొందడం జరిగిందన్నారు. ఈ పథకం కార్పొరేషన్ ఉద్యోగులకు, ఇతర ఉద్యోగులకు కూడా దశలవారీగా వర్తింప చేయాలని ఉద్దేశంలో ప్రభుత్వం ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఉద్యోగులు అంతా తమ ఖాతాలను శాలరీ ఖాతాలుగా మార్చుకునే విధంగా మోటివేట్ చేయాలని అన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులను మంత్రి కోరారు. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్, సెక్రటరీ వినయ్‌చంద్, జాయింట్ సెక్రటరీ గౌతమ్, ఎస్బీఐ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు

**అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి: ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆదేశం**



చిత్తూరు (చైతన్యరథం): నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర విభాగాలు, వార్డులను క్షణ్ణంగా పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వార్డులలో వైద్య సేవలను పొందుతున్న రోగులను కూడా పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలు వాటి వివరాలను, ఓపిగ్గా ఆరాదీశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఆధునిక యుగానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం అమలు పరిచే ఆధునిక వైద్యం పై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యాన్ని అందించాలని సూచించారు. అదే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని రకాల అభివృద్ధి చేసే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదే శిం చారు. మరీ ముఖ్యంగా సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించి, వాటి నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆశయాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్యాధికారులు రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల పై నమ్మకం కలిగేలా మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులకు సూచించారు.

# హజ్ యాత్రికుల శిక్షణ తరగతులు

**- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి ఫరూక్**




నంద్యాల (చైతన్యరథం): హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు అవసరమైన అవగాహన కల్పించేందుకు బుధవారం నంద్యాల లోని నేషనల్ పీజీ కళాశాలలో హజ్ యాత్రికుల శిక్షణ తరగతులు – 2026ను నిర్వహించారు. నంద్యాల, కర్నూలు జిల్లాలకు చెందిన హజ్ యాత్రికుల కోసం ఈ ఉమ్మడి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ హజ్ యాత్రికులకు ప్రభుత్వం తరపున అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, యాత్రికులు ఈ శిక్షణను సద్వినియోగం చేసు కుని పవిత్ర యాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాం క్షించారు. మోలానా అల్హాజ్ డాక్టర్ ఖాజీ అబ్దుల్ మజీద్ సాహెబ్ నిజామీ (కర్నూలు) యాత్రికులకు హజ్ యాత్రలో పాటించ వలసిన నియమాలు, ప్రార్థనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.ఇంతియాజ్ అహమ్మద్, నేషనల్ కాలేజీ సెక్రటరీ రఫీ అహ్మద్, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీఫయాజ్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల కోసం అంకితభావంతో పనిచేయాలి

**- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
**- ఆఫ్కాఫ్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు అభినందన**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్‌కు నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు వ్యవసాయ శాఖ మంత్రి కింజ రాపు అచ్చెన్నాయుడిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు వారికి శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల సంక్షమమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి మత్స్యకారుడికి చేరేలా కృషి చేయాలని కమిటీ సభ్యులకు మంత్రి సూచించారు. మత్స్యకారులు ఎదు ర్కొంటున్న సమస్యలను గుర్తించి, సహకార సంఘాల ద్వారా పరిష్కార మార్గాలు చూపాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, సంక్షేమ కార్యక్రమాల అమలుకు పూర్తి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. నూతన కమిటీ సమన్వయంతో, అంకితభావంతో పనిచేస్తే మత్స్యకారుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆఫ్కాఫ్ చైర్మన్ యాటగిరి రాంప్రసాద్, వైస్ చైర్మన్ రంగారావు, జిల్లా అధ్యక్షులు పోలిశెట్టి నాగరాజు, శ్రీనివాస్, పాపారావు, నగేష్, గురునాథం, పేరయ్య, జీవీ రత్నం పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తున్నాం

**- రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**- వైసీపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు**
**- మంత్రి ఫరూక్, గౌరు చరితరెడ్డి ధ్వజం**



నంద్యాల(చైతన్యరథం): రాజకీయ ప్రయోజనాల కోసం వైకాపా నేతలు ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, కమిషన్ల కోసం ప్రాజెక్టుల నిర్మాణాలను గాలికొదిలేసిన వారికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని న్యాయ, మైనారిటీ సంక్షమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మండిపడ్డారు. బుధవారం నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో శ్రీశైలం, నంది కొట్కూరు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర రెడ్డి, గీతా జయసూర్యలతో కలిసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇసుక, మట్టి, మద్యం మాఫియాలపై ఉన్న శ్రద్ధ సాగునీటి ప్రాజెక్టులపై లేదని వారు మండిపడ్డారు. వెలుగోడు ప్రాజెక్టు ద్వారా ప్రతి అడు గును తడిపి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలగనూరు కరకట్ట మట్టిని సైతం వైకాపా హయాంలో అమ్ముకున్నారని ఆరోపించారు. కరకట్ట ప్రమాదంలో ఉన్నా పట్టించుకోకుండా తప్పుడు సమాచా రం ఇచ్చారని, కూటమి ప్రభుత్వం వచ్చాక తక్షణ మరమ్మతులకు కోటి రూపాయలు, శాశ్వత పనుల కోసం ఇటీవల మరో రూ. 58 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే ప్రాజెక్టుల కోసం రూ.6600 కోట్లు మంజూ రు చేసిందని గుర్తు చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ప్రాజెక్టులపై అవగాహన లేని వైకాపా నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రాజెక్టుల అభివృద్ధిపై వైకాపా నేతలు చర్చకు సిద్ధమా అని బుడ్డా రాజశేఖర రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కుప్పం వరకు సాగునీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటి సంఘాల చైర్మన్ రామ లింగారెడ్డి, డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్ పాల్గొన్నారు.

# అనుమతులు ఉన్నా మైనింగ్‌కు అడ్డంకులు

- పవన్‌కళ్యాణ్‌కు ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ కమిటీ ఫిర్యాదు
- చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రాలు, ప్రాంతాలు వేరైనా మన మంతా భారతీయులం. ఏ రాష్ట్రం వారు ఏ రాష్ట్రంలో అయినా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాగే ఏ రాష్ట్రం వారు ఏ రాష్ట్రంలో అయినా పనులు చేసుకోవచ్చని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. స్థానికేతరుల పేరిట అనుమతులు ఉన్నా పనులు చేయకుండా అడ్డు తగిలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయం లో మధ్యప్రదేశ్, మాండ్లా పార్లమెంటు సభ్యులు, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తే పవన్‌ను కలిశారు. ఈ మర్యాదపూర్వక భేటీలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం పరిధిలోని సదుం లో మధ్యప్రదేశ్ వాసులు గ్రానైట్ మైనింగ్‌కు అనుమతులు పొందా రని, స్థానిక నాయకులు మైనింగ్ ప్రక్రియను అడ్డుకుంటున్నారని డాక్టర్ కులస్తే దృష్టికి తీసుకువచ్చారు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ మైనింగ్ ఎలా చేస్తారని బెదిరింపులకు దిగుతున్నారని చెప్పారు. ఈ అంశంపై స్పందించిన పవన్‌కళ్యాణ్ అలాంటి చర్యలకు పాల్ప డే వారిపై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, అనుమతులు ఉన్న వారు నిబంధనల ప్రకారం మైనింగ్ చేసుకునే ప్రక్రియను అధికార యంత్రాంగం చూస్తుందని భరోసా ఇచ్చారు.



## రాజధాని ప్రాంతంలో గణతంత్ర వేడుకలు

- అధికారులకు సీఎస్ విజయానంద్ ఆదేశం
- సన్నాహక ఏర్పాట్లపై సచివాలయంలో సమీక్ష



అమరావతి (చైతన్యరథం): రాజధాని ప్రాంతంలో తొలిసారిగా ఈనెల 26వ తేదీన 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించ నున్న నేపథ్యంలో అందుకు సంబంధించి పటిష్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సన్నాహక ఏర్పా ట్లపై ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. ఈనెల 26వ తేదీ ఉదయం రాజధాని ప్రాంతంలో తొలిసారిగా బహిరంగ ప్రదేశంలో గణతంత్ర దినోత్సవ వేడుక లను నిర్వహించనున్నందున ఆ కార్యక్రమం విజయవంతానికి వివిధ శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి అవసరమైన సూచనలు జారీ చేశారు. వేడుకల ప్రాంగణంలో తగిన తాగునీటి వసతి, పారి శుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగు దొడ్లు, బారీ కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికా రులను ఆదేశించా రు. ఏర్పాట్ల విషయంలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూడాలని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో లోక్ భవన్, హైకోర్టు, అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, సీఎం క్యాంపు కార్యాలయం సహా ఇతర ముఖ్య భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. పోలీస్ శాఖ తరపున తీసుకోవాల్సిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లపై సూచనలు జారీ చేశారు. అంతేగాక సెరిమోనియల్ పరేడ్‌కు ఏర్పాట్లు సక్రమంగా చేయాలని చెప్పారు. సీఆర్‌డీఏ ద్వారా వేడుకల ప్రాంగణం లెవెలింగ్, క్లీనింగ్ సహా అన్ని విధాలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఉద్యానవన శాఖ వేడుకల ప్రవేశద్వారాన్ని పూలతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడంతో పాటు ప్రవేశ మార్గానికి ఇరువైపుల పూలకుండీలు ఏర్పాటు చేసి అందగా తీర్చిదిద్దాలని సూచించారు. సమాచారశాఖ ద్వారా ముఖ్య అతిథి వారి గణతంత్ర దినోత్సవ సందేశం ప్రచురణ, సరిపడిన ప్రతులు సిద్ధం చేసి అందరికీ పంపిణీ చేసే ఏర్పాట్లు చేయాలన్నారు. పటిష్టమైన పబ్లిక్ అడ్రస్ సిస్టం, మీడియా లైవ్ కవరేజి, సంక్షేమ పథకాలపై శకటాల ప్రదర్శనకు చర్యలు తీసు కోవాలన్నారు. విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ సరఫరాకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ వేడుకల ప్రాంగణంలో అత్యవసర వైద్య బృందాలను, అంబులెన్సులను అందుబాటులో ఉంచాలన్నారు. గుంటూరు జిల్లా కలెక్టర్ వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని పర్యవేక్షించాలని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమా వేశంలో సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, ఐఅండ్‌పీఆర్ డైరెక్టర్ ఎస్.విశ్వనాధన్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, గుంటూరు జిలా ఎస్పీ వకుల్ జిందాల్, అటవీ దళాధిపతి పి.వి.చలపతిరావు, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ మోహన్‌రావు, తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే వర్చువల్‌గా ఎంఏయూడీ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్, అదనపు డీజీపీ శాంతిభద్రతలు మధుసూధన్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, ఆ శాఖ కమిషనర్ జి.వీర పాండ్యన్, ఆర్‌అండ్‌బీ, ట్రాన్స్‌కో, ఉద్యానవన, అగ్నిమాపక, ఆర్మీ, ఎన్‌సీసీ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబరు నాటికి బందరు పోర్టు పూర్తి

- ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటాం
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష
- పాల్గొన్న మరో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



మచిలీపట్నం (చైతన్యరథం): బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్‌లను పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటామని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ అధికారులు, మేఘా ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులతో సమీక్షిం చారు. మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలో ఒకేరోజు రూ.39 కోట్ల విలువైన ఆర్ అండ్ బీ పనులకు శంకుస్థాపనలు చేయడం సంతోషంగా ఉంది. రూ.33 కోట్ల వ్యయంతో చిన్నాపురం నుండి కమ్మవారి చెరువు రోడ్డు విస్తరణ పనులు, రూ.6 కోట్లతో కాలేఖాన్ పేట నుంచి చిన్నాపురం రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశాం. మరో రూ.5.50 కోట్ల వ్యయంతో శారదా నగర్ నుంచి కృష్ణా యూనివర్సిటీ-కోన మీదుగా చిన్నాపురం, రూ.6 కోట్ల వ్యయంతో తాళ్లపాలెం నుంచి నారాయణపురం వరకు ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆమో దించింది. రాష్ట్రంలో గత ఐదేళ్లలో రోడ్లపై పడిన గుంతలు కూడా పూడ్చని దుస్థితి నెలకొంది. కానీ కూటమి అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం. సుమారు రూ.1000 కోట్లతో గుంతలు పూడ్చాం. మచిలీపట్నం పోర్టును ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేసి జిల్లాకు తలమానికంగా నిలుస్తాం. ప్రతి మూడు నెలలకు ఒకసారి పను లపై సమీక్షించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూస్తాం. ఇప్పటికే డ్రెడ్జింగ్, భవన నిర్మాణ పనులను వేగవంతం చేశాం. గత ఐదు సంవత్సరాలు ఫిషింగ్ హార్బర్‌ను వైసీపీ నేతలు సబ్ లీజుల పేరుతో దోచుకున్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లను ముప్పుతిప్పలు పెట్టారు. వైసీపీ నేతల దుర్మార్గాల నుండి పోర్టును కాపాడుతూ.. ఐఐటీ చెన్నై నిపుణులు ఇచ్చిన డిజైన్ల మేరకు పనులు చేపడుతున్నాం. వేట నిషేధం ఎత్తివేసే సమయానికి హార్బర్‌ను పూర్తి చేసేలా ముందుకు వెళుతున్నామని వివరించారు.

**ఫిషింగ్ హార్బర్‌కు నడకుదిటి నరసింహారావు పేరు హర్షణీయం**

మత్స్యశాఖ మంత్రిగా మత్స్యకారుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన నడకుదిటి నరసింహారావు పేరును ఫిషింగ్ హార్బర్‌కు పెట్టడం సంతోషంగా ఉంది. 1999లో నరసింహారావు కృషితోనే హార్బర్ ఏర్పాటైంది. వారి సేవలను గుర్తు చేసుకునేలా హార్బర్‌కు పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. జిల్లాలో రోడ్లన్నింటినీ వీలైనంత త్వరగా అభివృద్ధి చేస్తాం. పోర్టు, హార్బర్, టూరిజం ప్రాజెక్టులను అనుసంధానిస్తూ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ నవీన్, మారిటైం బోర్డ్ సీఈఓ రాఘవరావు, మెగా ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన మాట నిలుపుకున్నాం

- రాజముద్రతో పాసు పుస్తకాలు అందజేస్తున్నాం
- క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమి లోకేషన్
- నాడు పబ్లిసిటీ పిచ్చితో జగన్ ఫొటోలు
- ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి





కొండపి(చైతన్యరథం): ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రాజముద్రతో పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. బుధవారం కొండపి మండలం తాటాకులపాలెం గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూ వివాదాలు లేకుండా స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పాలకులు రైతుల పాసుపుస్తకాలపై, హద్దు రాళ్లపై వ్యక్తిగత ఫొటోలను ముద్రించిందని చెప్పారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన వెంటనే రైతులకు సంబంధించిన భూముల వివరాలు, హద్దులు వెంటనే తెలుసు కోవచ్చన్నారు. భూమికి సంబంధించిన వారసులకు వారి సంబం ధించిన భూమి ఎక్కడ ఉందో తెలియకపోయినా స్కాన్ చేస్తే లోకేషన్ ద్వారా తమభూమి వద్దకు వెళ్లేలా ప్రభుత్వం జీపీఎస్ సౌకర్యం కల్పించిందన్నారు. కొత్త పాసు పుస్తకాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే తహసీల్దార్లకు దరఖాస్తు చేసుకుంటే వెంటనే, వాటిని వారు పరిష్కరిస్తారన్నారు. గతంలో పశువులకు మేత, విత్తనాలకు సబ్సిడీ, రైతులకు రుణాలు ఇచ్చామని, మరలా ఈ పథకాలను ప్రభుత్వం త్వరలో తీసుకొచ్చేలా చర్యలు తీసు కుంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 లక్షల మందికి ఈ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

**చాక్ పీస్ చేతబట్టి విద్యార్థులకు పాఠాలు**

నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం, పాలనాపరమైన అంశాల్లో తీరిక లేకుండా మంత్రి డోలా బుధవారం ఓ పాఠశాలలో ఉపా ధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కొండపి మండలం తాటాకులపాలెం మంత్రి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొన్న అనంతరం ఆ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను మంత్రి సందర్శించారు. చాక్ పీస్ చేతబట్టి తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురు విద్యార్థులను ప్రశ్నలడిగారు.

# శిల్పా చక్రపాణిరెడ్డి అనుచరుల భూ కబ్జాలు

**వైసీపీ నేతల దౌర్జన్యం..సాగు భూమి స్వాధీనం - బి.కొత్తకోటలో ఆ పార్టీ నాయకుల అక్రమాలు - అర్జీలు స్వీకరించిన మంత్రి అనగాని, అశోక్‌బాబు**

మంగళగిరి (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అనుచరులు బెదిరింపులతో భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని నంద్యాలకు చెందిన చెన్నమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో గోడు వెళ్లబోసుకుంది. మహానంది మండలం బుక్కాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని ఫారెస్ట్ భూముల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుంది. తెలుగుగంగ ప్రధాన కాలువ పరిధిలో మహానంది, బుక్కాపురం, కడమల, తిమ్మాపురం గ్రామాల మధ్య దాదాపు 500 ఎకరాల ఫారెస్ట్ భూమి ఉంది. కలెక్టర్, అటవీ శాఖ అధికారులకు ఫిర్యా దులు చేసినా ఫలితం లేదు. మహానంది పరిధిలోని సర్వే నెంబర్లు 681, 797, 798, 799, 800, 809, 810లలో 87 ఎకరాలు 31 సెంట్లు, అలాగే తిమ్మాపురం సర్వే నెం.169లో 16 ఎకరాలు 80 సెంట్లు భూమి ఉంది. అయితే 27 మంది దళిత కుటుంబా లకు ఒక్క సెంటు భూమి కూడా లేదు. వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు అర్జీలు స్వీకరించారు.

### వైసీపీ నాయకుల భూకబ్జా

సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామానికి చెందిన నారాయణ స్వామి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.103/1ఉఎ1లో 75 సెంట్ల మెట్ట భూమి ఉంది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అధికారుల సహ కారంతో వైసీపీ నేతలు ఈ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకు న్నారు. 2021లో తమ అనుభవంలో ఉన్న భూమిని నిలిపివేసి తమకు హక్కు లేకుండా చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమికి హద్దులు చూపడం లేదు

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం ముదిగుబ్బ గ్రామానికి చెందిన నాగరాజు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన కుటుంబానికి చట్టబద్ధంగా మంజూరైన వ్యవసాయ భూము లకు సంబంధించి ఇప్పటివరకు కొలతలు, హద్దులు చూపడం లేదు. తమ తండ్రి చిన్న అక్కులన్న కుటుంబానికి చెందిన సర్వే నెంబర్లు 286-3, 298-3-1,



298-3-2, తలారి రాధకి చెందిన 298-2, 298-6, 298-8 భూములపై ప్రభుత్వ పాసు పుస్తకాలు, ఖాతాలు ఉన్నప్పటికీ, స్థానికంగా వైసీపీ నేతలు హేమ లమ్మ, వెంకటేష్, శంకర్ నాయక్‌లు దౌర్జన్యంగా అడ్డుకుంటూ కొలతలు జరగనివ్వడం లేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### దేవస్థాన భూముల్లో ఇసుక తవ్వకాలు

అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటకు చెందిన సురేంద్ర బాబు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానానికి సంబంధించిన సర్వే నెం.1847 లో గల భూముల్లో గత వైసీపీ ప్రభుత్వం కాలంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిగాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 2023-2026 కాలానికి వేలం ద్వారా సర్వే నెం.1847-1ను పాడుకొన్నప్పటికీ ఇప్పటివరకు దేవదాయశాఖ అధికారులు భూమిని చూపించలేదు. వైసీపీకి చెందిన వ్యక్తులు దేవస్థాన భూమిలో 10 సెంట్లు అక్రమంగా ఆక్రమించి సర్వే నెం.847లో నిర్మాణాలు చేపట్టారు. ఈ అక్రమాలపై తక్షణమే విచారణ జరిపి ఆక్రమణలు తొలగించి దేవస్థాన భూములను పరిరక్షంచాలని కోరాడు.

### మాజీ సైనికుడి భూమిలో చెరువు తవ్వకం

పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలం ఐనపర్రు గ్రామానికి చెందిన కర్రి గోపిరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 1999 కార్గిల్ యుద్ధ సమయంలో ఎయిర్ ఫోర్స్‌లో బాధ్య తలు నిర్వర్తించి రిటైర్ అయ్యాయి. ఎయిర్ ఫోర్స్‌లో పనిచేస్తున్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా సర్వే నెం.194/3లో 3 ఎకరాల బంజరు భూమిని (ఆర్.సి.నెం.145/97/బీ, తేదీ 31-05-1999, డీ ఫారంఉ7) తమ పేరున మంజూరు చేశారు. ఆ భూమిని ఎంతో ఖర్చు చేసి అభివృద్ధి చేసి సాగులోకి తీసుకు వచ్చాను. అయితే 2019లో అప్పటి వైసీపీ ప్రభుత్వం ఆ భూమిలో చెరువు తవ్వి, తమకు పొలం లేకుండా చేసింది. అప్పట్లో అధికా రులు వేరే చోట భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలు కాలేదు. వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమిని మరొకరి పేర్లపై ఎక్కించారు

ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం శివన్నపాలెం గ్రామా నికి చెందిన రామకృష్ణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాళ్లూరు మండలం వాగుకాయలపాడు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 383/11, 333/3, 384లలో మొత్తం 13.24 సెంట్లు పూర్వీకుల భూమి తమ చట్టబద్ధంగా ఉంది. గత ప్రభుత్వంలో 2021 జూన్‌లో ఎలాంటి హక్కు పత్రాలు లేని రామచంద్రయ్య, కోయి లింగయ్య తదితరుల పేర్లపై అక్రమంగా ఎక్కించేందుకు ప్రయత్నాలు చేశారు. అప్పటి సర్వేయర్ శివ, ఎంఆర్ఓ బ్రహ్మయ్య అక్రమాలకు సహకరించారు. సర్వే నెం.384లోని 4.69 సెంట్లలో 1.50 సెంట్ల భూమిని, అలాగే ఇతర భూములను కందిమళ్ల కోటే శ్వరరావు, బ్రహ్మయ్య పేర్లపై అక్రమంగా ఆన్‌లైన్‌లో మార్చారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమి సమస్యను పరిష్కరించాలి

సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం ముచ్చురామ గ్రామానికి చెందిన కృష్ణయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామం లో సర్వే నెం.15లో ఉన్న భూమికి సంబంధించి గత వైసీపీ ప్రభుత్వ కాలంలో బోసే లక్ష్మణి అనే వ్యక్తికి అనుకూలంగా అప్పటి తహసీల్దారు ఒక్కరికే ఏకపక్షంగా సబ్ డివిజన్ చేశారు. ఈ అన్యాయంపై హైకోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాలతో ఆ సబ్ డివిజన్ రద్దు చేయబడింది. అయినప్పటికీ కోర్టు నిర్ణయం ప్రకారం అందరికీ సమానంగా సబ్ డివిజన్ చేయాలని కోరు తూ ధర్మవరం ఆర్డీఓ/ఎంఆర్ఓ కార్యాలయాలను పలుమార్లు కలిసినా అధికారులు పట్టించుకోవడం లేదు. వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి

- 102 ప్రాజెక్టులు రద్దు చేసి ద్రోహం చేశాడు
- ఎత్తిపోతలపై స్టే ఇస్తే కౌంటర్ కూడా దాఖలు లేదు
- పనుల పేరుతో వేల కోట్లు దోపిడీ చేశారు
- నేడు టీడీపీపై అబద్ధాలతో దుష్ప్రచారం చేస్తున్నారు
- రాష్ట్రాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడమే వారి పని
- సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): రాయలసీమలో 102 సాగునీటి ప్రాజెక్టులును రద్దు చేసిన జగన్‌రెడ్డి రాయలసీమ కట్టప్పగా మిగిలి పోయారని, రాయలసీమ ద్రోహి జగన్ అని సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాయలసీమ ప్రాజెక్టులకు సంబంధించిన కాలువలను వెడల్పు చేసి ఎక్కువ నీటి సామర్థ్యంతో సీమ రైతాంగానికి నీరందిం చేందుకు జగన్ ఐదేళ్ల పాలనలో ఆలోచన చేయలేదు. కొత్త రిజర్వాయర్లు కట్టాలి.. ఉన్న రిజర్వాయర్లను రిపేరు చేయాలి.. దీంతో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవాలి..అన్న ఆలోచన జగన్ చేయలేదు. ముఖ్యమంత్రి అయిన వెంటనే జీఓ 365 తెచ్చి 102 ప్రాజెక్టులను రద్దు చేసి రాయలసీమకు, సీమ రైతాంగానికి తీరని ద్రోహం చేశాడని ధ్వజమెత్తారు.

### 2020లో రాయలసీమ ఎత్తిపోతలపై స్టే

రాయలసీమ ఎత్తిపోతల పథకంపై 2020లోనే స్టే తెచ్చామని తెలంగాణ మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పారు. మరీ నాలుగేళ్లు అధికారంలో ఉన్న జగన్‌రెడ్డి ఎందుకు కౌంటర్ దాఖలు చేయ లేదు. దీన్ని బట్టి అబద్ధాలు చెప్పుకుంటూ టీడీపీపై అసత్యాలు చెబుతున్నారు. నాలుగేళ్లు కౌంటర్ దాఖలు చేయలేకపోవడంతో నిజమైన రాయలసీమ ద్రోహులు మీరు కాదా? రెండు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలన్నదే జగన్ ధ్యేయం. కృష్ణా జలాలు ఒక్క గ్రావిటీలోనే తీసుకోగలం. కేఆర్ఎంబీ పర్మిషన్ లేదు.. కేంద్రం అనుమతి లేదు..గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు లేవు.. ఎందుకు ప్రారంభించారో జగన్ సమాధానం చెప్పాలి. వందలాది కోట్లు దుబారా చేశారు. ఇదంతా జగన్ దోపిడీకి నిదర్శనం. దోచుకుని రెండు రాష్ట్రాల ప్రజల మధ్య విబేధాలు సృష్టించి రెండు రాష్ట్రాల్లో రాజకీయంగా లబ్ది పొందాలనే దురుద్దేశంతోనే ఇదంతా చేశారు. రాయలసీమకు నిజమైన ద్రోహి జగన్‌రెడ్డే. కట్టప్ప ఎలా వెనుకనుంచి పొడిచాడో ఆ విధంగా రాయలసీమ ప్రజలకు ద్రోహం చేశాడు. 800 అడుగుల వరకు తెలంగాణ వరకు నీళ్లు తీసుకోవచ్చు. ముచ్చుమర్రి నుంచి 798 అడుగుల నుంచే నీరు తీసుకోగలుగుతాం. కృష్ణా జలాలను ఈ ఒక్క ప్రాంతంలోనే గ్రావి టీతో నీళ్లు తీసుకోగలం. ముచ్చుమర్రికి సంబంధించిన 13 పంపులకు కరెంట్ బిల్లులు కూడా జగన్ కట్టలేదు. అనుమతులు లేకుండానే రాయసీమ ఎత్తిపోతలకు రూ.990 కోట్లు ఎందుకు ఖర్చు చేశావ్? అందుకే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని దుయ్యబట్టారు.

### కర్నాటక ప్రాజెక్టులను జగన్ అడ్డుకోలేదు

అప్పర్ తుంగ, అప్పర్ భద్ర ప్రాజెక్టులను కర్నాటక ప్రభుత్వం కడుతున్నా జగన్‌రెడ్డి అడ్డుకోలేదు. కనీసం అభ్యంతరం కూడా చెప్పలేదు. అలగనూరు కుంగింది. రూ.36 కోట్లు కేటాయిస్తే పోయేది కానీ జగన్ ఒక్క రూపాయి ఇవ్వలేదు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39 మంది చనిపోవడానికి కారణం జగన్. శ్రీశైలం డ్యామ్ రిస్క్‌లో పడే పరిస్థితి వచ్చింది. కొత్తవి కట్టడం కాదు ఉన్న ప్రాజెక్టులను పట్టించుకోలేదు. హంద్రీనీవాను జగన్ రెడ్డి హయాంలో ఎందుకు అధునికీకరించలేదని ప్రశ్నించారు.

### వైసీపీ బతుకే ఫేక్ ప్రచారం

సాక్ష పత్రిక, బ్లూ మీడియా, పేటియం బ్యాచ్‌లు చేసే ఫేక్ ప్రచారాలు ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో తెలియక ప్రజలు అయోమయానికి గురయ్యే ఆస్కారం ఉంది. వివేకాను చంపి నారాసుర రక్త చరిత్ర అని వారి పత్రికలో వారే వేసుకున్నారు. శ్రీవారి పింక్ డైమెండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని చెప్పి అధికారంలోకి రాగానే ఆ కేసు విత్ డ్రా చేసుకున్నారు. 300కు పైగా ఆలయాలపై దాడులు చేసి ధ్వంసం చేశారు. ఏమీ తెలియనట్లు మాకు సంబంధం లేనట్లు ఉన్నారు. రాజశేఖర్‌రెడ్డిని చంపింది రిలయన్స్ వాళ్లంటూ ప్రచారం చేసి అదే అంబానీ కుమారుడిని ఇంటికి ఆహ్వానించి కౌగిలించుకుని.. వారి మనిషికి ఎంపీ పదవిని కట్టబెట్టిన చరిత్ర వైసీపీది. వారంరోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి ఇతర 700లకు పైగా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా పట్టించుకోకుండా ప్రజల్ని మోసం చేసిన చరిత్ర జగన్‌ది. వై నాట్ 175 అనే నినాదంతో నేడు 11 సీట్లకు పరిమితం అయ్యారు. పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలిపోయి కర్నాటక వాస్తవ్యుడు జగన్. ఎన్నికలప్పుడు సిద్ధం సిద్ధం అని చెప్పి హోర్డింగ్స్ పెట్టారు. ఆ పార్టీ ప్యాకప్ అయ్యేందుకు సిద్ధమని సందేశమిచ్చారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శలు చేస్తున్నారు. నిజం గా రెడ్‌బుక్ ఉంటే అంకుశం సినిమాలోలా కొడాలిని నడిపించి తీసుకెళ్లేవాళ్లం. అలాంటి కక్ష రాజకీయాలు లేవని రుజువైంది. నేడు కొడాలి నాని పరిస్థితి కోడికి ఈకలు పీకేసినట్లయిందని వ్యాఖ్యానించారు.

### కూటమి ప్రభుత్వంలో సీమ ప్రాజెక్టులకు మహర్దశ

కూటమి ప్రభుత్వంలో రాయలసీమ ప్రాజెక్టులకు మహర్శన పట్టించాం. తుంగభ్రదకు రూ.58 కోట్లు అలగనూరుకు రూ.36 కోట్లు, గోరకల్లుకు రూ.54 కోట్లు, శ్రీశైలంకు రూ.203 కోట్లు ఖర్చు చేశాం. రూ.3870 కోట్లు ఖర్చు చేసి 738 కి.మీ. హంద్రీ నీవా పనులు పూర్తి చేసి కృష్ణా నీరు పారే విధంగా పనులు చేశాం.

కుప్పం వరకు కృష్ణా నీటిని అందించిన ఘటన చంద్రబాబుది. కుప్పంలో జగన్‌రెడ్డి సినిమా సెట్టింగ్ వేడి డ్రామా చేశాడు. సాయంత్రానికే ఎత్తేశారు. రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో జగన్ కేవలం రూ.2 వేల కోట్లు రాయలసీమకు ఖర్చు చేశాడు. రూ.7 లక్షల కోట్ల బడ్జెట్‌లో టీడీపీ రూ.12,441 కోట్లు ఖర్చు చేసింది. ఈ 18 నెలల్లోనే రూ.8 వేల కోట్లు ఖర్చు చేశాం. రోజాను సినిమా వాళ్లు పంపించేశారు, టీవీ వాళ్లు వద్దన్నారు. ఆమె మాట్లాడుతుంది. రోజాకు ఏ పని లేక రోడ్లపైకి వచ్చి మాట్లాడుతుంది. వైసీపీ నేతలకు దమ్ముంటే రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై చర్చకు రావాలి. కూటమి ప్రభుత్వంలో రూ.20 వేల కోట్లు ఒక్క రాయ లసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశాం. ఇది సీమ ప్రజలకు తెలుసు. వైసీపీ సైకో బ్యాచ్, అవినీతి పత్రికలు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని గుర్తుంచు కోవాలని హితవుపలికారు.

# ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి గుమ్మడి సంధ్యారాణి



విశాఖపట్నం (చైతన్యరథం): విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడేలా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. బుధవారం రుషికొండ (విశాఖ)లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్న సివిల్స్ ప్రిలిమ్స్ కోచింగ్ కార్యక్రమాన్నిఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అవసరమైతే తప్ప మొబైల్ ఫోన్లు వినియోగించరాదన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు స్టడీమెటీరియల్ను అందజేశారు. రాష్ట్ర గిరిజన సంక్షమ శాఖ డైరెక్టర్ ఎస్. భార్గవి మాట్లాడుతూ.. ఇక్కడ కేంద్రంలో నాలుగు నెలలపాటు 100 మంది విద్యార్థులకు అన్ని సదుపాయాలతో శిక్షణ అందిస్తామన్నారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షల్లో విజయం సాధించి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.

# మన్యం జిల్లాలో ఏనుగుల గుంపు హల్‌చల్

**● ఆందోళనలో గ్రామస్థులు... 70 బస్తాల ధాన్యం ధ్వంసం చేసిన గజరాజులు**



మన్యం (చైతన్యరథం): మన్యం జిల్లాలో ఏనుగులు అలజడి సృష్టిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న ఏనుగుల సంఖ్యతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ గ్రామంలోకి వచ్చి దాడులు చేస్తాయోనని వణికిపోతున్నారు. దీంతో ప్రాణాలు అరచేతిలో పెట్టకుని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. అడవుల్లో సంచరించే ఏనుగుల గుంపుల మధ్య అస్తిత్వ పోరాటం వల్ల సమీప గ్రామాల వారికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. కొన్నిసార్లు గజరాజులు ఆధిపత్యం కోసం పోట్లాడుకుంటున్నాయి. అంతేకాక పంట పొలాల్లో దిగి విధ్వంసం సృష్టిస్తున్నాయి. తాజాగా పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గంగరేగువలస గ్రామంలో ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది. మంగళవారం రాత్రి గ్రామంలోకి ప్రవేశించిన గజరాజులు ధాన్యం బస్తాలను ధ్వంసం చేశాయి. దీంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో సుమారు 70 బస్తాల ధాన్యం ధ్వంసమయ్యాయి. కళ్ల ముందే ధాన్యం నాశనం కావడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఏనుగుల గుంపును గ్రామం నుంచి తరలించి, పంట నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు.

**ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి హామీ:** మన్యం జిల్లాలో ఏనుగుల దాడిపై మంత్రి సంధ్యారాణి, కలెక్టర్, డీఎఫ్‌వోతో మాట్లాడారు. గంగరేగువలస గ్రామంలో ధాన్యం బస్తాలను ఏనుగులు ధ్వంసం చేశాయి. నష్టపోయిన రైతుల పంట పరిహారం అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని అధికారులు వివరించారు. అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని మంత్రి సంధ్యారాణి అన్నారు.

**కుంకీ ఏనుగులు:** మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఏనుగుల దాడులు పెరిగిపోయాయి. పంట పొలాలను ఏనుగుల గుంపులు తొక్కి నాశనం చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. వీటి దాడులను అరికట్టి రైతన్నలకు ఊరట కలిగించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోని శిక్షణ పొందిన 4 కుంకీలను కర్ణాటక నుంచి ఆంధ్రాకు తీసుకువచ్చారు. ప్రత్యేక శిక్షణ అనంతరం రంగంలోకి దిగిన కుంకీలు ఏనుగుల గుంపులను అడవులకు మళ్లించాయి.

ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన, లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికి కూడా వీటిని ఉపయోగిస్తారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న అటవీ ఏనుగుల గుంపును కుంకీలు విజయవంతంగా దారి మళ్లించి అడవిలోకి తరిమికొట్టాయి. దీంతో కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్? కూడా విజయవంతమైంది. అదే ఉత్సాహంతో కుంకీ ఏనుగుల మలి ఆపరేషన్ మొదలైంది. రాత్రి అడవి ఏనుగులు పంటల మీదకు రాకుండా కుంకీ కట్టడి చేశాయి.

**వినూత్న చర్యలకు శ్రీకారం:** ఇప్పటికే ఏనుగులు జనావాసాలు, పొలాల్లోకి రాకుండా అటవీశాఖ అధికారులు వినూత్న చర్యలు కూడా చేపట్టారు. అందులో భాగంగా చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో సోలార్ లైట్ల ఏర్పాటుకు సైతం శ్రీకారం చుట్టారు. ఈ దీపాలను ఎలిఫెంట్ డిటర్రెంట్ లైట్లుగా అధికారులు పేర్కొంటున్నారు. రాత్రి సమయాల్లో ఏనుగులు జనావాసాల వైపు వస్తున్నప్పుడు వాటి కళ్లలోకి ఈ లైట్ల ఫోకస్‌తో పాటు శబ్దాలు చేస్తాయి. తద్వారా ఏనుగులు బెదిరి వెనుదిరుగుతాయని స్థానిక అటవీ రేంజ్ అధికారి జయశంకర్ తెలిపారు.

# పలాసలో అక్రమ గ్రావెల్ దందాపై ఎమ్మెల్యే గౌతు శిరీష ఉక్కుపాదం

**●అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తూ సంచలన నిర్ణయం... చట్టబద్ధమైన క్వారీలు లేవన్న మైనింగ్ శాఖ**



పలాస (చైతన్యరథం): పలాస నియోజకవర్గంలో కొండలను కొల్లగొడుతూ, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న అక్రమ గ్రావెల్ మాఫియాపై స్థానిక శాసనసభ్యురాలు గౌతు శిరీష తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గతంలో జరిగింది ఒక లెక్క, ఈ రోజు నుంచి మరో లెక్క.. అక్రమంగా ఎవరు తవ్వకాలు జరిపినా, వారి వెనుక ఎవరున్నా ఉపేక్షించేది లేదు," అని ఆమె తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు పోలీస్, రెవెన్యూ, మైనింగ్, రవాణా శాఖల అధికారులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆమె దిశానిర్దేశం చేశారు.

**అధికారులకు పూర్తి స్వేచ్ఛ - నా పేరు చెప్పినా వదలొద్దు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ... "నేను చేయని తప్పుకు నిందలు మోయడానికి సిద్ధంగా లేను. ఈ రోజు నుంచి ఏ అధికారిపైనా రాజకీయ ఒత్తిడి ఉండదు. అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వాహనాలను తక్షణమే సీజ్ చేయండి, ఫైన్లు వేయండి, అవసరమైతే వారి లైసెన్సులు రద్దు చేయండి. మీకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాను. ఈ విషయంలో ఎవరు తలదూర్చినా, చివరికి నా పేరు చెప్పినా ఉపేక్షించవద్దు," అని అధికారులకు భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో వీఆర్వోలకు తెలియకుండా ఉండదని, ఇకపై ఎక్కడ అక్రమం జరిగినా సంబంధిత అధికారిదే బాధ్యత అని, వారిని కలెక్టర్‌కు సరెండర్ చేస్తానని స్పష్టం చేశారు.

**పలాసలో చట్టబద్ధమైన గ్రావెల్ క్వారీలు లేవు: మైనింగ్ ఏడీ విజయలక్ష్మి**

సమావేశంలో పాల్గొన్న మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) బి. విజయలక్ష్మి నియోజకవర్గంలోని పరిస్థితిని వివరించారు. "పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో కలిపి మొత్తం 21 లీజులు ఉండగా, వాటిలో అత్యధికం పర్యావరణ అనుమతులు, రెవెన్యూ బకాయిలు వంటి కారణాలతో పనిచేయడం లేదు. ప్రస్తుతం పలాస నియోజకవర్గంలో అధికారికంగా పనిచేస్తున్న గ్రావెల్ క్వారీ ఒక్కటి కూడా లేదు," అని ఆమె తెలిపారు. అభివృద్ధి పనులకు, ప్రభుత్వ అవసరాలకు గ్రావెల్ అవసరమైతే, సంబంధిత శాఖలు ఉచిత పర్మిట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వాణిజ్య అవసరాలకు లేదా ప్రైవేట్ వ్యక్తులు క్వారీల కోసం మైనింగ్ శాఖ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీర్ఘకాలిక పరిష్కారంగా, ఏపీఎండీసీ ద్వారా వజ్రపుకొత్తూరు మండలంలో రెండు పెద్ద క్వారీలను ప్రతిపాదించామని, అవి అందుబాటులోకి వస్తే సమస్య చాలా వరకు తీరుతుందని ఆమె వివరించారు.

**ప్రతిపక్షాలకు, మీడియాకు సూచన**

గత ప్రభుత్వ హయాంలో కొండలు కరిగిపోయినప్పుడు మాట్లాడని వారు, ఇప్పుడు కొండలను రక్షించాలని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ప్రతిపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అలాగే, అక్రమ తవ్వకాలపై వార్తలు రాస్తున్న మీడియా, ఆ తవ్వకాలు జరుపుతున్న వ్యక్తుల పేర్లను కూడా ప్రచురిస్తే, చర్యలు తీసుకోవడానికి తమకు మరింత సులభం అవుతుందని ఆమె మీడియా ప్రతినిధులను కోరారు.

**జగన్నాథ సాగరం ఆక్రమణలపైనా చర్యలు**

ఈ సమావేశంలో జగన్నాథ సాగరం చెరువు ఆక్రమణల అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. ఇప్పటికే 31 సెంట్ల భూమి ఆక్రమణకు గురైందని రెవెన్యూ అధికారుల నివేదిక ఇచ్చారని, దీనిపై ఎంతటివారైనా సరే క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జేసీబీ, ట్రాన్స్‌పోర్ట్ యజమానులు చట్టబద్ధంగా వ్యాపారం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, అయితే అనుమతుల ప్రక్రియను "సింగిల్ విండో" విధానంలో సులభతరం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్ రావు పాల్గొన్నారు.

# మంత్రి పార్థసారథి చొరవతో దీక్ష విరమించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్లలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం దిశగా అడుగులు పడాయి. వేతన సవరణ కోరుతూ గత 15 రోజులుగా నిరసన దీక్ష చేపట్టిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, రాష్ట్ర సమాచారఉపౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఇచ్చిన హామీతో దీక్షను విరమించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా వేతన సవరణ కోరుతున్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేతన సవరణకు ప్రభుత్వం అనుకూలంగా ఉన్నప్పటికీ యూనివర్సిటీ నుంచి అవసరమైన సమాచారం అందడంలో జాప్యం జరుగుతోందని అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం మంత్రి పార్థసారథిని వ్యక్తిగతంగా కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, యూనివర్సిటీ ఛాన్సలర్ మూర్తితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని మంత్రి పార్థసారథి తెలిపారు. బుధవారం అసిస్టెంట్ ప్రొఫెసర్లను వ్యక్తిగతంగా కలవాల్సి ఉన్నప్పటికీ, అత్యవసర పనుల నిమిత్తం అమరావతి వెళ్లవలసి రావడంతో ఆయన ఫోన్ ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్లతో సంభాషించారు.

వేతన సవరణ అంశంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నందున పరిష్కారానికి కొద్దిగా సమయం పట్టే అవకాశం ఉందని, అయినప్పటికీ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఉన్నత విద్యాశాఖ నుంచి సమాచారం అందిన నేపథ్యంలో, దీక్షను విరమించాల్సిందిగా మంత్రి పార్థసారథి అసిస్టెంట్ ప్రొఫెసర్లను కోరారు.

దీంతో గత 15 రోజులుగా కొనసాగుతున్న నిరసన దీక్షను అసిస్టెంట్ ప్రొఫెసర్లు విరమించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి వ్యక్తిగత



సహాయకులు గణేష్ నిమ్మరసం అందించి ప్రొఫెసర్లతో దీక్ష విరమింపజేశారు.

# అమృత భారత్ 2.0 కింద కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్రం అంగీకారం

**●కొండపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ.10 కోట్ల అభివృద్ధి ప్రతిపాదనలు**

**●రైల్వే అధికారులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ జాయింట్ ఇన్స్పెక్షన్**



కొండపల్లి (చైతన్యరథం): అమృత భారత్ 2.0 కింద కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి అంగీకరించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో విజయవాడ రైల్వేస్టేషన్‌కు ప్రత్యామ్నాయ రైల్వే స్టేషన్‌గా గొల్లపూడిలోని బల్క్ లైన్ల స్టేషన్ ఉపయోగపడే అంశాన్ని పరిశీలించాలని కోరటం జరిగిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి, కొండపల్లి-విజయవాడ రైల్వే ట్రాక్ వెంట డ్రైన్ల సమస్య, గొల్లపూడి రైల్వే స్టేషన్ స్థల పరిశీలనకు సంబంధించి రైల్వే అధికారులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ జాయింట్ ఇన్స్పెక్షన్ బుధవారం చేయటం జరిగింది. ముందుగా కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి సంబంధించి ప్లాట్ ఫామ్ ఎత్తు పెంచటం, ఇతరత్రా సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పన అంశాలను పరిశీలించిన అనంతరం, కొండపల్లి-విజయవాడ రైల్వే ట్రాక్ పై నడుచుకుంటూ వెళ్లి డ్రైన్ల సమస్యను పరిశీలించారు. కొండపల్లి ఎస్టీ కాలనీ వద్ద రైల్వే ట్రాక్ కింద ఉన్న డ్రైనేజీలో ప్రతి ఏడాది వర్షాకాలం నీళ్లు సక్రమంగా పారుదల కాక అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు రైల్వే అధికారులకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వివరించారు. అలాగే గొల్లపూడిలోని బల్క్ స్టేషన్‌ను సందర్శించి అక్కడ రైల్వే స్టేషన్ ఏర్పాటుకు అనువుగా వున్న స్థలాన్ని రైల్వే అధికారులతో కలిసి పరిశీలించటం జరిగింది.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... విజయవాడ రైల్వే స్టేషన్‌కు గొల్లపూడిలోని బల్క్ లైన్ల స్టేషన్ ప్రత్యామ్నాయ రైల్వే స్టేషన్‌గా ఉపయోగపడుతుందన్నారు. బల్క్ లైన్ల స్టేషన్‌లో మూడు రైల్వే ట్రాక్స్ మధ్యలో రైల్వే స్టేషన్ ఏర్పాటుకు 150 ఎకరాల స్థలం అనుకూలంగా వుందన్నారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో ఈ అంశంపై చర్చించగా.... ఈ స్థలాన్ని రైల్వే అధికారులతో కలిసి పరిశీలించేందుకు రావటం జరిగిందన్నారు. కొండపల్లి రైల్వేస్టేషన్ ఆధునికీకరణకు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్‌తో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో కూడా కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి అంశంపై మాట్లాడటం జరిగిందన్నారు. కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి, ఆధునికీకరణకు సంబంధించి రూ.10కోట్ల అభివృద్ధి ప్రతిపాదనలు అధికారులు రైల్వే శాఖకు పంపించినట్లు తెలిపారు. రాజధాని అమరావతికి ఉపయోగపడే విధంగా కొండపల్లి రైల్వే స్టేషన్ వుంటుందని, త్వరలోనే ఈ స్టేషన్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగుతాయన్నారు.

ఇప్పటికే కొండపల్లి నుంచి గొల్లపూడి రైలు మార్గంలో వున్న ఎల్.సి నెంబర్ 147, 148 ఆర్వోబిలకు టెండర్లు పూర్తి అయ్యాయన్నారు. ఎల్.సి నెంబర్ 140కి ఆర్.యు.బి మంజూరు కాగా, ఎల్.సి.నెంబర్ 150కి మంజూరైన టూ లైన్ ఆర్.వో.బిను 4 లైన్ ఆర్.వో.బి చేయాలని కోరటం జరిగిందన్నారు.

కొండపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలతో పాటు, ఈ రైల్వే ట్రాక్ ఏరియాలో కొండపల్లి మున్సిపాలిటీ ప్రజలు పడుతున్న ఇబ్బందులపై రైల్వే శాఖ ఉన్నతాధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరిన మేరకు, ఇక్కడి సమస్యలను రైల్వే అధికారులకు స్వయంగా చూపించి, వివరించినట్లు ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... కొండపల్లి రైల్వేస్టేషన్ ఆధునికీకరణకు ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అమృత భారత్ 2.0 పథకంలో భాగంగా కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం రూ.10కోట్ల మంజూరుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారన్నారు. కొండపల్లి వాసుల కల అయిన నూతన రైల్వే స్టేషన్ నిర్మాణం త్వరలోనే సాకారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీ పుట్టా మహేష్



ఏలూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "మీ భూమి - మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా బుధవారం చింతలపూడి నియోజకవర్గం, జంగారెడ్డిగూడెం నందు రైతులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. గతానికి భిన్నంగా ఎటువంటి ప్రచార ఆర్భాటాలు లేకుండా కేవలం ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులకు మంత్రి నారా లోకేష్ చేయూత

**●బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ఇస్త్రీ బళ్లు అందజేత**

**●మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని టీడీపీ నాయకులు అన్నారు. బుధవారం మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలోని పలువురికి బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ఇస్త్రీ బళ్లు స్థానిక నాయకులు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 26వ వార్డుకు చెందిన గద్దె వెంకటేశ్వరమ్మకు టిఫిన్ బండి, టిడ్కోకు చెందిన కొతవరపు సత్యవతికి బడ్డీకొట్టు, 21వ వార్డుకు చెందిన షేక్ షాహినాకు తోపుడు బండి అందజేశారు. మంగళగిరి మండలం నూతక్కి గ్రామానికి చెందిన కందిపిల్లి రాజు, చిలకల వెంకటేశ్వరరావు, పఠాన్ సుభానిలకు టిఫిన్ బళ్లు, దుగ్గిరాల మండలం పెదకొండూరు గ్రామానికి చెందిన వల్లభపురం లక్ష్మయ్యకు ఇస్త్రీ బండి, గొడవర్రు గ్రామానికి చెందిన పెండ్యాల బుజ్జికి బడ్డీకొట్టు, రేవేంద్రపాడు గ్రామానికి చెందిన కుందర బాలరాజుకు ఇస్త్రీ బండి అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి అవసరమైన బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ఇస్త్రీ బళ్లు అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే స్పందించిన ఆయన వెంటనే బళ్లు తయారు చేయించి నాయకుల చేతుల మీదుగా అందజేయించారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి మండల అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనితలు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ చేయూత అందిస్తూనే ఉంటున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం మంత్రి నారా లోకేష్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అమోఘం అన్నారు.

# థయిలాండ్ ఐసీయూలో ఉన్న నెల్లూరు వాసికి మంత్రి నారాయణ అండ



నెల్లూరు (చైతన్యరథం): థయిలాండ్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న నెల్లూరు వాసి నవీన్ కుమార్ కు అవసరమైన వైద్య సహాయం అందించేందుకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ కృషిచేస్తున్నారు .ఏపీ ఎన్ఆర్టీ చైర్మన్ వేమూరి రవి, ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ కుమార్‌లకు సమాచారం అందించి అండగా నిలవాలని కోరారు. నెల్లూరు సిటీ మూడోడివిజన్ మైపాడుగేట్ సెంటర్ కు చెందిన మద్దూరు సుబ్బారావు కొడుకు మద్దూరు నవీన్ కుమార్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఉద్యోగం చేసేందుకు హైదరాబాద్ వెళ్ళాడు. అక్కడ నుంచి థయిలాండ్ వెళ్లిన నవీన్ కుమార్ అస్వస్థకు గురై కుప్పకూలిపోయాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన నవీన్ కుమార్‌ను స్నేహితులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న నవీన్ కుమార్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పటంతో నెల్లూరులోని కుటుంబసభ్యులకు స్నేహితులు సమాచారం అందించారు. దిక్కుతోచని అయోమయంలో పడిన బంధువులు మంత్రి నారాయణ దృష్టికి విషయం తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన మంత్రి నారాయణ అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. నవీన్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఏపీ ఎన్ఆర్టీ చైర్మన్ వేమూరి రవి, ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ కుమార్‌లకు సమాచారం అందించి అండగా నిలవాలని, అవసరమైన వైద్య చికిత్సతో పాటు ఇతర సాయం అందించాలని కోరారు. నవీన్ ఆరోగ్యపరిస్థితిని తెలుసుకొంటూ అందుతున్న వైద్యసహాయంపై మంత్రి నారాయణ ఎప్పటికప్పుడు ఆరా తీసున్నారు.

# సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు



పోలవరం (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలనలో భాగంగా బుధవారం హెలికాప్టర్‌లో పోలవరం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధిలు పుష్పగుచ్చాలతో ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు, పితాని సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీషదేవి, కామినేని శ్రీనివాస్, ఏపి ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఐజి జి.వి.జి.అశోక్ కుమార్, ఆర్డీఆర్ ప్యాకేజీ కమీషనర్ పి.ప్రశాంతి, జిల్లా కలెక్టర్లు ,.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ, ప్రతాప్ శివకిషోర్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఏపి భవన నిర్మాణ కార్మిక, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణలు ముఖ్యమంత్రికి పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ ఉ ఎక్స్ అఫీషియో జాయింటు కలెక్టరు వి.అభిషేక్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, ఆర్డీఓలు యం.అచ్యుత అంబరీష్, యం.వి.రమణ, ఉన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన కన్నా



సత్తెనపల్లి (చైతన్యరథం): పట్టణంలోని రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థినీలకు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ నోటు పుస్తకాలు, పెన్నులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని, తల్లిదండ్రులకు మరియు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తెచ్చుకునేలా చేయాలన్నారు. భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, పాఠశాల అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం తరఫున అన్నివేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ఎంఎస్ఎంఈ డైరెక్టర్లు కృషి చేయాలి

**◆ ఏపీ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ రాపర్ల జగ్గారావు ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న జీవీ**

వినుకొండ (చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్‌గా వినుకొండ నియోజకవర్గం ఈపూరు టీడీపీ నాయకులు రాపర్ల జగ్గారావును ప్రభుత్వం నియమించడం ఎంతో సంతోషకరమని ప్రభుత్వ చీఫ్ విప్, సీరియస్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళగిరిలోని గోపు గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన ప్రమాణస్వీకారం మహోత్సవానికి ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ జీవి హాజరై డైరెక్టర్ రాపర్ల జగ్గారావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (MSME) వృద్ధి కోసం డైరెక్టర్లు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పనిచేసే ఆంధ్రప్రదేశ్ (MSME) మరియు ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్మెంట్ పాలసీ 4.0 ద్వారా “ ఒక వ్యవస్థాపకుడు, ఒక కుటుంబం “ లక్ష్యన్ని సాధించే దిశగా పయనించాలన్నారు. గ్రామీణ వెనుకబడిన ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు, నిరుద్యోగం, పేదరికంని తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. సూక్ష్మ, చిన్న, మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ పరిధిలో నడుస్తున్న లక్ష్యలకు అనుగుణంగా డైరెక్టర్లు కొత్త పాలసీలను రూపొందించడం, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించాలని, (MSME) లకు అవసరమైన ప్రోత్సాహకాలు, మద్దతును అందించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ రాపర్ల జగ్గారావు మాట్లాడుతూ... నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన సీఎం చంద్రబాబునాయుడుకి, మంత్రి నారా లోకేష్‌కి, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకి ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పదవికి వన్నె తెచ్చి, పరిశ్రమల వృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జగ్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గుడివాడ బైపాస్ రోడ్డును ప్రారంభించిన మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి

గుడివాడ (చైతన్యరథం): బుధవారం గుడివాడలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటించారు. ఆయనకు పెదకాలవ సెంటర్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రూ.2.50 కోట్ల నిధులతో అభివృద్ధి చేసిన గుడివాడ బైపాస్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. రహదారి నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి ద్విచక్ర వాహనంపై.. మూడు కిలోమీటర్ల బైపాస్ రోడ్డులో ప్రయాణించారు.

# కార్యకర్తల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'కార్యకర్తలతో ముఖాముఖి'

గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం “కార్యకర్తలతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖాముఖి” నిర్వహించారు. వివిధ డివిజన్ల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ తమ ప్రాంతాల్లోని సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని శ్రద్ధగా విని తక్షణ పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కార్యకర్తలే పార్టీకి బలం, పార్టీ అభివృద్ధికి మూలస్తంభాలని పేర్కొన్న ఎమ్మెల్యే, వారి సమస్యలు పరిష్కరించడమే తన ప్రధాన బాధ్యత అని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా అమలు చేసేందుకు కార్యకర్తల సూచనలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలతో పాటు కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి భరోసా ఇచ్చారు.



# సమిష్టి కృషితో సమస్యలను పరిష్కరించుకుందాం : ఎమ్మెల్యే వెనిగండ్ల

**●గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్, అధికారులతో సమీక్షా సమావేశం**

గుడివాడ (చైతన్యరథం): ప్రభుత్వం, అధికారులు, ప్రజలు, అందరి సమిష్టి కృషితో గుడివాడ నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించుకుందామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం పర్యటించారు. ముందుగా మండల జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్లో కూరాడ పరిసర గ్రామస్తులు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాముకు అందజేశారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. అర్జీలు అందించిన ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా ప్రజలతో ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని వివిధ శాఖల అధికారులతో రైతాంగ సమస్యలు, అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలిపారు. అనంతరం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. వ్యాగన్లు పెట్టించి పక్క జిల్లాల్లో దాన్యం కొనుగోలు చేయించి గిట్టుబాటు ధర కల్పించిన ఎమ్మెల్యే రాముకు సమావేశంలో పాల్గొన్న పలువురు రైతులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... ప్రజా దర్బార్లో అందించిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామన్నారు.ప్రభుత్వ పాలసీ పర సమస్యలు, ఆర్థికపర సమస్యల పరిష్కారం కొంత ఆలస్యం అవుతుందని కానీ పరిష్కరించడం మాత్రం పక్కా అని ఆయన అన్నారు. తుఫాను వచ్చినప్పుడు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటినుంచే ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఇప్పటికే కూటమి పద్దెనిమిది నెలల పాలనలో మండలంలోని ఇరిగేషన్ కాలువలు, డ్రైన్లలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ప్రస్తుత సీజన్లో ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని... రాబోవు సీజన్లో డ్రైయర్లను ఏర్పాటు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో గుడ్లవల్లేరు మండలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను పూర్తి చేసామన్నారు.రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి మండలంలో జరుగుతుందని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి అభ్యర్థులే దొరకరు

**◆పార్టీని, కార్యకర్తల్ని పట్టించుకోకుండా ప్రభుత్వంపై బురదజల్లడమే జగన్ పనిగా పెట్టుకున్నాడు : ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): అధికారంలో ఉన్నప్పుడు ప్రచారపిచ్చితో, 11 స్థానాలకు పరిమితమయ్యాక విమర్శలు, విషప్రచారంతో పార్టీని, కార్యకర్తల్ని జగన్ పూర్తిగా విస్మరించాడని, తమ గోడు వినేవారు లేక, దిక్కుతోచని స్థితిలో వైసీపీ కేడర్ పక్కచూపులు చూస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నాదెండ్ల మండలం చిరుమామిళ్లకు చెందిన 70 వైసీపీ కుటుంబాలు బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో తిరిగి మాజీమంత్రి ప్రత్తిపాటి సమక్షంలో మరలా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గిరిజన పెద్దలు మొగిలి శ్రీనివాసరావు, తోకల వీరస్వామి, మొగిలి నాగయ్య, కోటేశ్వరరావు మరియు ఇతర కార్యకర్తల కుటుంబాలకు చెందిన సుమారు 200 మంది వైసీపీ కార్యకర్తలకు తెలుగుదేశం కండువాలు కప్పిన ప్రత్తిపాటి, వారిని ప్రేమగా సొంత కుటుంబంలోకి ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. కూటమిప్రభుత్వంపై కువిమర్శలతో జగన్ ప్రజల్లో, పార్టీలో పలుచన అవుతున్నారు. ప్రజల్ని, రాష్ట్రాన్ని విచ్చలవిడిగా దోచేసినందుకే ప్రజలు తనను ఇంటికి పంపారనే కనీస ఇంగితం లేకుండా, అధికారం దక్కలేదన్న అక్కసుతో జగన్ నిత్యం కూటమిప్రభుత్వంపై కువిమర్శలు చేస్తూ ప్రజల దృష్టిలో, సొంత పార్టీలో పలచన అవుతున్నాడని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. జగన్ వ్యవహారశైలి ఇలానే కొనసాగితే, స్థానిక సంస్థల ఎన్నికల నాటికి వైసీపీకి అభ్యర్థులే దొరకరని ఆయన స్పష్టంచేశారు. గతంలో టీడీపీ మద్దతుదారులైన గిరిజనుల్ని గత పాలకులు ప్రలోభాలకు గురిచేసి, భయపెట్టి తమ పార్టీలోకి తీసుకున్నారని, వారికి ఇళ్లు, ఇళ్లపట్టాలు ఇస్తామని చెప్పి మోసగించారని, వారంతా నేడు మరలా టీడీపీలోకి రావడం సంతోషకరమని ప్రత్తిపాటి తెలిపారు. ఇళ్ల పట్టాల పేరుతో మాజీమంత్రి రజనీ తమను మోసగించి డబ్బులు తీసుకున్నారు. మాజీమంత్రి విడదల రజనీ మంత్రిగా ఉన్నసమయంలో తమను ఇబ్బందిపెట్టి, భయపెట్టి వైసీపీలోకి వెళ్లేలా చేశారని, ఇళ్ల పట్టాల పేరుతో ఒక్కోకుటుంబం నుంచి తమ వద్ద రూ.20వేల నుంచి రూ.50వేల వరకు వసూలు చేశారని నాదెండ్ల మండలం చిరుమామిళ్లకు చెందిన హరికృష్ణ చెప్పారు. ఆనాడు రజనీ బెదిరింపులకు భయపడి టీడీపీని వీడి, వైసీపీలో చేరిన 70 గిరిజన కుటుంబాలకు చెందిన 200 మంది కార్యకర్తలం నేడు ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమక్షంలో సంతోషంగా టీడీపీలో చేరామని హరికృష్ణ తెలిపారు. చంద్రబాబు నాయకత్వ పనితీరు, సమర్థత.. కూటమి ప్రభుత్వ సుపరిపాలన, నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి అభివృద్ధి చేస్తున్నతీరు బాగున్నాయని పార్టీలోకి వచ్చినవారు తెలియచేశారు.

# ఆంధ్ర సారస్వత సేవా పురస్కార గ్రహీతకు ఘన సత్కారం



నందిగామ (చైతన్యరథం): బళ్ళారి రాఘవ కళా సమితి అధ్యక్షులు బొబ్బిళ్ళపాటి సాయి ప్రతిష్టాత్మకమైన ఆంధ్ర సారస్వత సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బొబ్బిళ్ళపాటి సాయిని శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు భాష, సాహిత్యం, కళారంగాల అభివృద్ధికి బొబ్బిళ్ళపాటి సాయి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆమె కొనియాడారు. ఇటువంటి పురస్కారాలు మరెన్నో అందుకుని సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కళాభిమానులు పాల్గొని బొబ్బిళ్ళపాటి సాయికి అభినందనలు తెలిపారు.

# జోసఫ్ తంబి మహోత్సవాలకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌కు ఆహ్వానం

ఉంగుటూరు (చైతన్యరథం): కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెద్దఅవుటపల్లిలో సెయింట్ జోసఫ్ తంబి 81వ వర్ధంతి మహోత్సవాలు జనవరి 13 నుంచి 15వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు హాజరుకావాల్సిందిగా గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ను పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ పాలడుగు జోసఫ్ ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల విశిష్టత, భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా ఫాదర్ జోసఫ్ వివరించారు. ప్రతి ఏటా ఈ వర్ధంతి మహోత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని, ఈ ఏడాది కూడా వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు కొలుసు రవీంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు మున్నా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి అభివృద్ధిలో కీలక మలుపు

**●ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



సర్వేపల్లి (చైతన్యరథం): సర్వేపల్లి అభివృద్ధి కీలక మలుపు చోటుచేసుకుందని, ప్రజా రోగ్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మొన్న పొదలకూరులో డయాలసిస్ సెంటర్... నిన్న వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు.. నేడు బ్రహ్మదేవంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు శంకుస్థాపనకు సిద్ధం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మొదటి దశలో రూ. 20కోట్లతో ముత్తుకూరు మండలం బ్రహ్మదేవంలో హాస్పిటల్ నిర్మాణానికి ముందుకొచ్చిన SEIL 30 పడకలతో నిర్మిస్తున్న ఆస్పత్రిలో ప్రజలకు వైద్యసేవలతో పాటు మెడికల్ టెస్టులు కూడా ఉచితమేనని అన్నారు. సోమిరెడ్డి ప్రత్యేక వినతితో ఆస్పత్రి స్థాయిని 50 పడకలకు పెంచేందుకు కూడా సన్నాహాలు జరుగుతున్నాయని, ఆస్పత్రి ప్రాంగణంలోకి రోగి ప్రవేశించి కోలుకుని బయటకు వెళ్లే వరకు అన్నీ ఉచితమేనని, భోజనం కూడా SEIL ఆధ్వర్యంలోనే ఏర్పాటు కావడం హర్షణీయమన్నారు. ఆస్పత్రి నిర్వహణతో పాటుగా నర్సింగ్ కళాశాలలో విద్యార్థినులకు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. సీఎస్ఆర్ నిధుల సదివినియోగంలో విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ఎస్ఈఐఎల్ కంపెనీ సీఎస్ఆర్ నిధులతో సర్వేపల్లిలో ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టం జరిగిందని, ఇప్పుడు రూ. 1.30 కోట్లతో డయాలసిస్ యూనిట్లో 3 బెడ్లు, పొదలకూరు, వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యాధునిక స్కానర్లు, వాటర్ ప్లాంటు, కంప్యూటర్లు, జనరేటర్లు తదితర పరికరాలు అందించారని అన్నారు. రాబోయే రోజుల్లో మల్లికార్జునపురం గిరిజన కాలనీని దత్తత తీసుకుని గిరిజనుల ఆర్థిక అభ్యున్నతికి ప్రోత్సాహిస్తామని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు.

# దర్శికి డిప్యూటీ సీఎం సంక్రాంతి గిఫ్ట్

**●3 కోట్ల 4లక్షల రూపాయలతో బీటీ రోడ్లకు గ్రీన్ సిగ్నల్**

**●డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి (చైతన్యరథం): నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలు కల్పన తాగునీటి వసతిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కోరిన కొన్ని గంటల్లోనే సంబంధిత రోడ్ల మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేయడం ఎంతో హర్షణీయమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి గొట్టిపాటి లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు. దర్శి ప్రజలకు హామీ ఇచ్చిన కేవలం 5 గంటలలో దర్శి అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనుమతులు ఇస్తూ ఆదేశాలు జారీ చేయడం ఎంతో శుభ పరిణామమని, దర్శి అభివృద్ధిలో పవన్ కళ్యాణ్ సహకారాన్ని మేము ఎన్నటికీ మర్చిపోలేము అని, ఈ సందర్భంగా ఆయనకు దర్శి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రుణపడి ఉంటామని లక్ష్మీ వెల్లడించారు.

# పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన చల్లా రామచంద్రారెడ్డి



పుంగనూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం తీసుకువచ్చిన మీ భూమి మీ హక్కు అనే కార్యక్రమాన్ని పుంగనూరు నియోజకవర్గ పులిచెర్ల మండలం ఎలంక వారిపల్లి నందు నిర్వహించిన పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎంఆర్‌ఓ మరియు రెవెన్యూ సిబ్బంది మండల స్థాయి అధికారులు రైతులు తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాల విషయంలో రీ సర్వేలో జరిగిన లోపాలను గురించి వివరించి ప్రతి రైతుకు అన్యాయం జరగకుండా సుపరిపాలనను అందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య ఉద్దేశమని సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు వారి ఆనందాన్ని మాటలు రూపంలో వ్యక్తం చేయడం జరిగింది.

# ఎమ్మెల్యేలు, అధికారుల సమన్వయతో ఔటర్ రింగ్ రోడ్డు ప్లాన్ సిద్ధం చేయండి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



కోవూరు (చైతన్యరథం): ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని ఔటర్ రింగ్ రోడ్డు ఫైనల్ ప్లాన్ సిద్ధం చేయాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన నెల్లూరు నగరంలోని కలెక్టరేట్‌లో నుడా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... ఔటర్ రింగ్ రోడ్డు కోవూరు నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ మరియు సర్వేపల్లి నాలుగు నియోజకవర్గాలతో ముడిపడి అంశమని క్షత్ర స్థాయిలో పరిస్థితులను తెలుసుకోకుండా ఎమ్మెల్యేలతో మాట్లాడకుండా ప్లాన్ రూపొందించడం తగదన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు గురించి స్థానిక అధికారులకు వివరించడంతో పాటు ప్రజల నుంచి ఎటువంటి అభ్యంతరాలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఔటర్ రింగ్ రోడ్డు డిజైన్ రూపొందించే ఏజన్సీపై ఉందన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి అంటే రింగ్ రోడ్డు అవసరమేనని... అయితే ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని అందరికి ఆమోద్యయోగంగా ఔటర్ రింగ్ రోడ్డు డిజైన్ చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నెల్లూరు నగర కార్పరేషన్ మరియు బుచ్చి మున్సిపల్ కమీషనర్లు నందన్, బాలకృష్ణ, నుడా, రెవిన్యూ, ఇరిగేషన్, విద్యుత్, అటవీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గండికోట వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి సవిత



కడప (చైతన్యరథం): గండికోట వారోత్సవాల పోస్టర్‌ను కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవితమ్మ, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షలు భూపేష్ సుబ్బరామిరెడ్డి, ఎమ్మెల్యేలు, వరదరాజులరెడ్డి, సుధాకర్ యాదవ్, చైతన్య రెడ్డి, మాధవి రెడ్డి, రితేష్ రెడ్డి, డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇది మన పండగ, మన ఊరు, మన అందరిదీ, ఈ ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతాం : గుమ్మనూరు జయరాం



గుంతకల్లు (చైతన్యరథం): గుంతకల్లు మండలం గుండాల తండా గ్రామం నందు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు కోటి 35 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సీసీ రోడ్లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... మొదట్లో తాను నియోజకవర్గంలో అడుగుపెట్టినప్పుడు మా గ్రామంలో సీసీ రోడ్లు డ్రైనేజీలు చాలా అద్వాన పరిస్థితిలో ఉన్నాయని గ్రామస్తులు తనకు విన్నవించుకున్నారని స్పందించి నియోజకవర్గంలోనే అత్యున్నత స్థాయిలో మన గుండాల తాండ గ్రామానికి కోటి 35 లక్షలు వ్యయంతో సీసీ రోడ్లు నిర్మించి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మొదట్లో తాము చెప్పిన విధంగానే గుంతకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపి చూపిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గ్రామస్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారి యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ప్రజలకు బాధ్యతగా సేవ చేయండి

**●నూతన ఆశా వర్కర్లుకు నియామక పత్రాలు అందించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి (చైతన్యరథం): క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎంతో బాధ్యతాయుతంగా సేవలందించాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆశా వర్కర్లకు సూచించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఏడు మంది ఆశ వర్కర్లకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా నియామక పత్రాలు అందుకున్న ఆశ వర్కర్లు క్షత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని సూచించారు. మీకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగం లభించడం ఎంతో అదృష్టం అన్నారు. ఈ బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిని జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఆశా వర్కర్లుగా నియోజవర్గానికి చెందిన అశ్విని సుష్మ యశోద జానకి లీలావతి, పుష్పలకు నియామక పత్రాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతులు మీదుగా అందజేశారు.

**ప్రతి పెట్టుబడి ప్రకటన.. పరిశ్రమగా, ఉద్యోగాలుగా, మన ప్రజలకు ఆర్థిక అవకాశాలుగా మారాలనేదే తమ ధ్యేయం : సీఎం నారా చంద్రబాబునాయుడు**



## జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

### భద్రతా బలగాల ఉచ్చులో టెర్రరిస్టులు

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని కథువా జిల్లాలో ఎదురుకాల్పులు జరుగుతు న్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఇద్దరు ముగ్గురు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్టు సమాచారం అందడంతో గాలింపు చర్యలు జరుపుతున్నట్టు అధికారులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో బిలావర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కమద్ నల్లా సమీపంలో ఒక టెర్రరిస్టును స్థానికులు గుర్తించారు. ధన్ను పరోల్ వద్ద కూడా ఉదయం అతన్ని చూసినట్టు అధికారులకు సమాచారం అందిం ది. దీంతో అదనపు బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఎస్‌ఓజీతో పాటు సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్టు జమ్మూ ఐజీపీ భీమ్ సేన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్‌లో తెలిపారు. ఈ ఏడాది భద్రతా బలగాలు చేపట్టిన తొలి కీలక ఆపరేషన్ ఇదేనని, జమ్మూ ఐజీ, కథువా ఎస్ఎస్‌పీ శర్మ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారని భద్రతా బలగాలు తెలిపాయి. ప్రస్తుతం ఎదురెదురు కాల్పులు కొనసాగుతున్నాయి.

### వేడెక్కిన తమిళ రాజకీయాలు..

### ఎన్డీయే కూటమిలో చేరిన పీఎంకే



చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నాడీఎంకే, బీజేపీ కూటమితో పట్టాలి మక్కల్ కట్టి చేతులు కలిపింది. పీఎంకే అధ్యక్షుడు అంబుమణి రామదాస్ తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామిని కలుసుకుని ఎన్డీయే కూటమిలో చేరుతున్నట్టు ప్రకటించారు. అంబుమణి రామదాస్ తో కలిసి పళనిస్వామి మీడియాతో మాట్లాడుతూ పీఎంకే చేరిక తో తమ కూటమి మరింత బలపడిందని, మరి కొన్ని పార్టీలు కూడా తమతో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయన చెప్పారు. తమది 'విక్టరీ అలయెన్స్ అని ప్రకటించారు. అన్నాడీఎంకే నాయకత్వం లో ఎన్డీయేలో చేరేందుకు పీఎంకే చేతులు కలిపినట్టు అంబుమ ణి రామదాస్ తెలిపారు. మహిళల భద్రత, రైతులు, నిరుద్యోగం వంటి అంశాల్లో అధికార డీఎంకేపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నార ని, డీఎంకేను గద్దె దించడమే లక్ష్యంగా తాము పనిచేస్తామని చెప్పారు. భారీ మెజారిటీతో గెలిచి అన్నాడీఎంకే నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ ఏడాది ప్రథమార్ధంలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

### పశ్చిమ దేశాల వైఖరిపై జైశంకర్ సీరియస్

పశ్చిమ దేశాల వైఖరిపై భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పశ్చిమ దేశాలు వ్యవహరించిన తీరును ఆయన తప్పుబట్టారు. ఆపరేషన్ సిందూర్‌పై వచ్చిన రియాక్షన్స్ గురించి తాజాగా, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని పశ్చిమ దేశాలు తమకు లాభం ఉంటే తప్ప ఏ పని చేయటం లేదని అన్నారు. కానీ, ఎక్కడో కూర్చుని ఇండియాకు ఉచిత సలహాలు మాత్రం ఇస్తుంటాయని మండిపడ్డారు. తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడితే ఆ పశ్చిమ దేశాలు ఆందోళన చెందుతాయని, తమ సొంత ప్రాంతంలో జరిగితే మాత్రం వాటిని పట్టించుకోవని ఎద్దేవా చేశారు. కొంతమంది చెప్పేది ఒకటి.. చేసేది ఒకటి అంటూ మండిపడ్డారు. సాయం చేయాలనుకునే వారితో కలిసి పనిచేసేం దుకు భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే అలాగే సమాధానం ఇస్తామని తేల్చి చెప్పారు. ప్రస్తుతం చాలా దేశాలు స్వార్ధం కోసం మాత్రమే పనిచేస్తున్నాయని అన్నారు. వెనెజువెలాపై అమెరికా చర్యల నేపథ్యంలో జైశంకర్ పశ్చిమ దేశాలపై ఘాటు వ్యాఖ్యలు చేయటం హాట్ టాపిక్‌గా మారింది.

# ఏప్రిల్ 1 నుంచి జనగణన






దేశంలో జనగణన (సెన్సస్ 2027) తొలి విడతలో భాగంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు గృహాల లిస్టింగ్ జరుగుతుందని కేంద్ర హెూం శాఖ వెల్లడించింది. ప్రతి రాష్ట్రానికి 30 రోజుల వ్యవధి ఉంటుందని తెలిపింది. ఈ మేరకు బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రక్రియ ప్రారంభానికి ముందు పదిహేను రోజుల పాటు స్వీయ గణనకు ఆప్షన్ కూడా ఉంటుందని తెలిపింది. పదేళ్లకోసారి దేశవ్యాప్తంగా నిర్వహించే జన గణన 2021లో చేపట్టాల్సి ఉండగా.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. తాజాగా దీనిని చేపట్టాలని నిర్ణయించిన కేంద్రం.. రెండు దశల్లో నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. తొలిదశలో గృహాల లిస్టింగ్, గణన (2026 ఏప్రిల్-సెప్టెంబ రు), రెండో దశలో జనాభా లెక్కల సేకరణ (2027 ఫిబ్రవరి- మార్చి 1)ను నిర్వహించేందు కు భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ దఫా జనాభా

### కేంద్ర హెూంశాఖ వెల్లడి

లెక్కింపు డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు కేంద్రం ఇదివరకే స్పష్టం చేసింది. మొబైల్ యాప్ల ద్వారా జనాభా లెక్కల సమాచారాన్ని సేకరిస్తా మని, స్వీయ గణనకు ఇదెంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంది. మరోవైపు, జనగణనతో పాటే కుల గణనను కూడా చేపట్టనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది.

# కోళ్లు, మేకలవి ప్రాణాలు కావా?

- సుప్రీంకోర్టు అసహనం
- వీధి కుక్కల అంశంపై విచారణ



వీధి కుక్కల సమస్యపై ప్రస్తుతం విచారణ చేపడుతున్న సర్వోన్నత న్యాయస్థానం ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, ఎన్‌వీ అంజారీయాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం సుమో టోగా విచారణ చేపడుతున్న విషయం తెలిసిందే. దేశంలో కుక్క కాటు కేసుల సంఖ్య పెరగుతుండ టంపై సుప్రీం కోర్టు బుధవారం ఆందోళన వ్యక్తం చేసింది. జంతువుల సంఖ్య నియంత్రణకు సంబం ధించిన నిబంధనల అమలులో అధికార యంత్రాం గం విఫలమైందని వ్యాఖ్యానించింది. వీధి కుక్కల కారణంగా గత 20 రోజుల్లో ఇద్దరు న్యాయమూ ర్తులు యాక్సిడెంట్‌ల పాలపడ్డారని ధర్మాసనం పేర్కొంది. వారిలో ఒకరి వెన్నెముకకు గాయాల య్యాయని తెలిపింది. జంతు హక్కుల కార్యకర్తల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ప్రస్తుతం వీధి కుక్కలు ఉంటున్న చోటు నుంచి షెల్టర్‌లకు తరలించడం ఈ సమస్యకు పరిష్కారం కాదని అన్నారు. స్థానికులు షెల్టర్ హెూమ్స్ వరకూ వెళ్లి వీధి కుక్కలకు ఆహారం పెట్టరని తెలిపారు. జనావాసాల మధ్య వీధి కుక్కల ను అనుమతించాలా? వద్దా? అన్న అంశం గేటెడ్ కమ్యూనిటీల వెల్ఫేర్ అసోసియేషన్లే నిర్ణయించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయ పడ్డారు. వీధి కుక్కలు జనావాసాల మధ్య తిరుగాడ టాన్ని 90 శాతం మంది స్థానికులు వ్యతిరేకిస్తుంటే 10 శాతం మంది అనుకూలంగా ఉన్నారని చెప్పారు. జంతుప్రేమికులమంటూ రేపటి రోజున జనావాసాల మధ్యకు గేదెలను కూడా తీసుకొస్తారని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సీనియర్ అడ్వకేట్లు కేకే వేణుగోపాల్, కోలిన్ గొన్సాల్వేస్, ఆనంద్ గ్రోవర్, సీయూ సింగ్ తదితరులు కూడా తమ వాదనలు వినిపించారు.

అన్ని వాదనలు విన్న సర్వోన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. కుక్క కాటు కేసులు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. కుక్కలు ఏ మూడ్‌లో ఉన్నాయో, ఎప్పుడు కరుస్తాయో ఎవరు చెప్పగలరని ప్రశ్నించింది. శునకాల ప్రవర్తన ద్వారా ఏవి ప్రమాదకరమైనవో గుర్తించడం సాధ్యం కాదని అభిప్రాయపడింది. విద్యాసంస్థలు, హాస్పిటల్స్, రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లు తదితర ప్రాంతాల్లో కుక్క కాటు కేసులు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయని చెప్పింది. వీధి కుక్కల రక్షణపై పిటిషన్లు పెరుగుతున్న వైనంపై అసహనం వ్యక్తం చేసింది. 'అందరూ శునకాల గురించే మాట్లాడతారు? కోళ్లు, మేకల గురించి ఎవరూ మాట్లాడరు? వాటివి ప్రాణాలు కావా?' అని ప్రశ్నించింది. ఆయా ప్రాంతాల్లోని కుక్కలకు టీకాలు వేయించాలని అధికార యంత్రాంగానికి స్పష్టం చేసింది. రాత్రి సమయాల్లో రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారులపైకి జంతువులు రాకుండా చర్యలు తీసుకోవాలని కూడా తేల్చి చెప్పింది. ఈ అంశంపై రేపు కూడా విచారణ కొనసాగనుంది.

# ఛత్తీస్‌గఢ్‌లో 26 మంది మావోల సరెండర్

ఛత్తీస్‌గఢ్‌లో బుధవారం మరికొంత మంది మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయారు. సుక్మా జిల్లాలో సీనియర్ పోలీసు అధికారులు, సీఆర్‌పీఎఫ్ అధికారుల ముందు 26 మంది లొంగిపోయారు. వీరిలో 13 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. పోరుబాట వీడిన వారి పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పూనా మార్గెమ్ కార్యక్ర మంలో భాగంగా నక్సల్స్ లొంగిపోయినట్టు సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. గెరిల్లా దళాలతో పాటు దక్షణ బస్తర్, మాద్ డివిజన్, ఆంధ్ర ఒడిశా బార్డర్ డివిజన్‌లో ఈ మావోయిస్టులు క్రియాశీలకంగా ఉండేవారని ఎస్పీ తెలిపారు. తాజాగా లొంగిపోయిన వారిలో లాలీ అలియాస్‌పై ముచాకీ లఖ్మాపై అత్యధికంగా రూ.10 లక్షల రివార్డు ఉంది. కోరాపుట్ రోడ్డులో 2017 నాటి ఐఈడీ బాంబు పేలుడు ఘటనలో లఖ్మా పాత్ర ఉందని పోలీసులు తెలిపారు. నాటి ఘటనలో 14



మంది భద్రతా సిబ్బంది మరణించారని చెప్పారు. హెమ్లా లఖ్మా, ఆస్మితా అలియాస్ కామ్లా సాన్నీ, పదమ్ జోగీ, సందమ్ పాలేలపై రూ.8 లక్షల చొప్పున రివార్డు ఉంది. ఉద్యమబాట వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చిన వీరికి తక్షణ ఆర్థిక సాయంగా ఒక్కొక్కరికీ రూ.50 వేలు ఇచ్చినట్టు కూడా ఎస్పీ తెలిపారు. ఇతర మావోయిస్టులు కూడా తక్షణం హింసామార్గాన్ని వీడాలని పిలుపునిచ్చారు. జన జీవన స్రవంతిలో కలిసే వారందరికీ భద్రమైె, గౌరవ ప్రదమైన జీవితం ఉంటుందని హామీ ఇచ్చారు.

# ఇరాన్‌లో పెరిగిన నిరసనలు

## నిర్బంధంపై ఆగ్రహ జ్వాలలు



ఇరాన్‌లో ఆర్థిక వ్యవస్థ పతనం కావడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ప్రజలు రోడ్లపైకి వచ్చి శాంతియుతంగా నిరసనలు, ధర్నాలు చేస్తున్నారు. కుంటుపడుతున్న ఆర్థిక పరిస్థితిని అరికట్టడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. దీంతో ప్రజల శాంతియుత నిరసనలను అణిచివేయడానికి ప్రభుత్వం భద్రతా దళాలను రంగంలోకి దించడం మరింత ఆగ్రహానికి కారణ మవుతోంది. భద్రతా దళాలు ఇప్పటివరకు 1200 మంది నిరసన కారుల్ని నిర్బంధిం చాయి. నిరసనకారులు, భద్రతా దళాల మధ్య జరిగిన ఘర్షణల్లో ఇప్పటివరకు 35 మంది మరణించారు. ఇలామ్ లోని సెంట్రల్ ప్రావిన్స్‌లోని అబ్దానన్ నగరంలో మంగళవారం రాత్రి భారీ నిరసనలను నిర్వహించారు. యువకులు, పెద్దలు, పిల్లలు, వృద్ధుల వరకు వేలాది మంది ప్రజలు నగరంలోని వీధుల్లో నడుస్తూ, నినాదాలు చేశారు. వారిని నిలువరించడం భద్రతా సిబ్బంది వల్ల కాలేదు. ప్రావిన్స్ రాజధాని ఇలాం నగరంలో, నిరసన కారులను అరెస్టు చేయడానికి భద్రతా దళాలు ఇమామ్ ఖొమేని ఆసుపత్రిపై దాడి చేశాయి. ఇరాన్‌లో 31 రాష్ట్రా లు ఉండగా, వాటిల్లో 27 రాష్ట్రాల్లో ప్రస్తుతం నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నిరసనల్లో 250 మంది పోలీసు లు, 45 మంది ఇతర బలగాలు సిబ్బంది గాయపడినట్టు సమాచారం. కాగా, శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిని ఇరాన్ ప్రభుత్వం చంపితే తాము జోక్యం చేసుకో వాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్చరించారు.

# వెనెజువెలా నౌక స్వాధీనం



వాషింగ్టన్: వెనెజువెలాపై ఇటీవల దాడి చేసి అధ్యక్షుడిని అదుపులోకి తీసుకున్న అమెరికా తాజాగా ఆ దేశానికి చెందిన చమురు నౌకను స్వాధీనం చేసుకుంది. అమెరికా ఆంక్షల కారణంగా అట్లాంటిక్‌లో నిలిచిపోయిన చమురు నౌకను రెండు వారాలుగా వెంబడించిన అమెరికా సైన్యం, తీరప్రాంత గస్తీదళం ఎట్టకేలకు దానిపైకి చేరుకుంది. ఈ విషయాన్ని అమెరికా సైన్యానికి చెందిన యూరోపియన్ కమాండ్ ధ్రువీకరించింది. అమెరికా ఆంక్షల ఉల్లంఘన కింద ఎం/వీ బెల్లా-1 చమురు నౌకను స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటించింది. ఈ నౌకకు రక్షణగా రష్యా నౌకాదళాలను మోహరించినప్పటికీ తాజా పరిణామం చోటుచేసుకోవడం విశేషం. గత నెలలో వెనెజువెలా వైపు వెళ్తున్న ఎం/వీ బెల్లా-1 నౌకను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా కోస్ట్ గార్డులు ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. రష్యా ఆ నౌకకు మద్దతుగా సబ్ మెరైన్, యుద్ధ నౌకను మోహరించింది. అమెరికా కోస్ట్ గార్డుల నుంచి తప్పించుకుని నౌక అట్లాంటిక్‌లో తిరుగుతుండగా ఎట్టకేలకు అమెరికా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. వెనెజువెలాతో రాజకీయ, ఆర్థిక సంబంధాలను పటిష్టం చేసుకున్న రష్యా తరచు అమెరికా ఆంక్షలు చట్టవిరుద్ధమని ప్రకటిస్తూ వచ్చింది. రష్యా ఫ్లాగ్ కింద నడుస్తున్న నౌకల విషయంలో జోక్యం సహించేమని హెచ్చరికలు కూడా చేసింది. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది.

# పాక్‌లో లష్కరే, హమాస్ ఉగ్ర నాయకుల సమావేశం



ఇస్లామాబాద్: ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన పాకిస్థాన్ నైజం మరోసారి బయటపడింది. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా, హమాస్ నేతలు ఇటీవల పాకిస్థాన్‌లోని గుజ్రాన్‌వాలాలో సమావేశమ య్యారు. పాకిస్థాన్ మర్కజే ముస్లిం లీగ్ నిర్వ హించిన ఈ సమావేశంలో హమాస్ సీనియర్ కమాండర్ నాజీ జహీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. లష్కరే కమాండర్ రషీద్ అలీ సంధుతో జహీర్ భేటీ అయ్యాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అమెరికా నిషేధించిన రెండు ఉగ్రవాద సంస్థలు ఒకేచోట సమవేశం కావడం సంచలనవుతుండగా, రెండు ఉగ్రవాద గ్రూపుల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడమే ముఖ్య ఉద్దేశంగా ఈ సమావేశం జరిగినట్టు తెలుస్తోంది.

**పాకిస్థాన్‌తో జహీర్ సంబంధాలు**

పాకిస్థాన్‌తో నాజీ జహీర్‌కు ఉన్న సంబంధాలు కొత్తవి కావు. 2025లో ఆయన పలువురు హమాస్ నేతలతో కలిసి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) వెళ్లాడు. ఇది పహల్గాం ఉగ్రదాడికి ముందు జరిగింది. పీఓకే పర్యటన సందర్భంగా భారత వ్యతిరేక ర్యాలీలో లష్కరే తయ్యిబా, జైషే మొహమ్మద్ కమాండర్లతో కలిసి జహీర్ పాల్గొన్నాడు. దీనికి ముందు 2024 జనవరిలో కరాచీని జహీర్ సందర్శించాడు. కరాచీ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడాడు. 2024 ఏప్రిల్‌లో ఇస్లామాబాద్ పర్యటించాడు. ఇస్లామాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ సన్మానం అందుకున్నాడు. ఇవేకాకుండా, 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో హమాస్ ఉగ్రదాడి జరిపిన తర్వాత వారానికి నాజీ జహీర్ పాకిస్థాన్‌కు వెళ్లాడు. జమియత్ ఉలేమా-ఇ-ఇస్లాం అధిపతి మౌలానా ఫజల్ ఉర్ రెహ్మాన్‌ను కలిశాడు.

# కొలంబియా, మెక్సికో, క్యూబాలపై టార్గెట్!

**వెనెజువెలా తరహాలో చర్యలు చేపడతామని హెచ్చరించిన ట్రంప్**

భారీగా చమురు వనరులున్న వెనెజువెలాలో చొరబడి ఆ దేశ అధ్యక్షుడిని డ్రగ్స్ సరఫరా ఆరోపణలతో ఎత్తుకెళ్లిన అమెరికా.. మరో మూడు దేశాలనూ లక్ష్యంగా చేసుకుంది. డ్రగ్స్ అక్రమ రవాణా ఆపకపోతే.. కొలంబియా, మెక్సికో, క్యూబా దేశాల పాలకులకూ ఇదే గతి పడుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు కూడా. డ్రగ్స్ మాట ఎలా ఉన్నా.. వెనెజువెలాలో చమురును చేజిక్కించుకోవడమే ట్రంప్ లక్ష్యమనేది అందరూ చెబుతున్నదే. మరి కొలంబియా, మెక్సికో, క్యూబాలకు ట్రంప్ హెచ్చరికల వెనుక అసలు కారణాలేంటి? ఆ దేశాలతో అమెరికాకు ఉన్న సమస్యలు, పరస్పర సంబంధాలు, ఇతర అంశాలు ఏమిటనే దానిపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అమెరికా ఉద్దేశాల వెనుక డ్రగ్స్‌తోపాటు అక్రమ వలసలు, సిద్ధాంతాలు, సహజ వనరులు, ఆ ప్రాంతాలపై వ్యూహాత్మక ఆధిపత్యం వంటి అంశాలెన్నో ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

**కొలంబియా.. బ్రిక్స్ వైపు మళ్లడం**

కొలంబియా దేశానికి ప్రపంచ డ్రగ్స్ రాజధానిగా పేరుంది. ప్రపంచంలో అత్యధికంగా కొకైన్ తయారయ్యేది అక్కడే. కానీ ఈ దేశాన్ని ట్రంప్ లక్ష్యంగా చేసుకోవడానికి వెనుక కారణాలు మాత్రం వేరే. నిజానికి మొదట్లో అమెరికాకు కొలంబియా మిత్ర దేశంగా ఉంది. 2012లో ఈ దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కూడా కుదిరింది. కొలంబియా వాణిజ్యంలో 34 శాతం అమెరికాతోనే జరుగుతుంది. ఆ దేశంలో డ్రగ్స్ కట్టడి కోసం అమెరికా భారీగా ఆర్థిక సహాయం కూడా అందించింది. 2021 నాటి లెక్కల ప్రకారం అమెరికాలో 16 లక్షల మంది కొలంబియన్లు వివిధ ఉద్యోగాలు, పనుల్లో ఉన్నారు. 2022లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కొలంబియాకు నాటోయేతర సన్నిహిత మిత్రదేశం హోదా కూడా ఇచ్చారు. కానీ కమ్యూనిస్టు భావాలున్న గుస్తావో పెట్రో కొలంబియా అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక అమెరికాతో దూరం పెరగడం మొదలైంది. అమెరికా డ్రగ్స్ వ్యతిరేక



విధానాల అమలుకు గుస్తావో పెట్రో నిరాకరించారు. అదే సమయంలో భారత్, రష్యా, చైనాల ఆధ్వర్యంలోని బ్రిక్స్ ప్లస్ కూటమిలో చేరేందుకు ఆసక్తి చూపారు. నాటోకు పోటీగా బ్రిక్స్ కూటమి తయారయ్యేలా ఉందంటూ అమెరికా ఇప్పటికే కారాలు మిరియాలు నూరుతోంది. ఈ క్రమంలో కొలంబియాపై కన్నెర్ర చేసింది. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. ట్రంప్ కొలంబియాకు ఆర్థిక సాయాన్ని నిలిపివేయడంతో పాటు సుంకాలనూ విధించారు. కరీబియన్ ప్రాంతంలో అమెరికా యుద్ధ నౌకలను మోహరించి, ఆధిపత్యాన్ని ప్రదర్శించడాన్ని కొలంబియా తప్పుబట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా వెనెజువెలా తరహాలో చర్యలు చేపడతామనీ హెచ్చరించారు.

**మెక్సికో.. వలసల సమస్య..**

అమెరికా, మెక్సికో ఇరుగుపొరుగు దేశాలే. ఇరు దేశాల మధ్య 3,145 కిలోమీటర్ల సుదీర్ఘ సరిహద్దు ఉంది. ఇరు దేశాల మధ్య సంబంధాల్లో ఎప్పుడూ ఒడిదుడుకులే. కానీ 2020లో అమెరికా, మెక్సికో, కెనడాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంతో అమెరికాకు మెక్సికో అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా మారింది. 2023లో ఈ దేశాల మధ్య వాణిజ్యం రూ.72 లక్షల కోట్లు (799 బిలియన్ డాలర్లు) కావడం గమనార్హం. అయినా మెక్సికో నుంచి అమెరికాలోకి అక్రమ వలసలు, ప్రమాదకర ఫెంటానిల్ సహా డ్రగ్స్ అక్రమ రవాణా, అమెరికాలో నేరాలు చేసే క్రిమినల్ గ్యాంగ్‌లకు మెక్సికో స్థావరంగా ఉండటం వంటివి సమస్యాత్మకంగా మారాయి. ట్రంప్ అక్రమ వలసలు, డ్రగ్స్ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకని అమెరికా, మెక్సికో సరిహద్దులో గోడ కట్టేపని కూడా మొదలుపెట్టారు. మెక్సికోపై సుంకాలు కూడా విధించారు. మెక్సికోలో డ్రగ్స్ ముఠాల స్థావరాలపై అమెరికా దళాలు దాడులకు దిగుతాయని ప్రకటించారు.

**మొదటి నుంచీ క్యూబా శత్రుదేశమే!**

కమ్యూనిస్టు దేశమైన క్యూబా సహజంగానే సిద్ధాంత పరంగా అమెరికాకు వైరి దేశం. సోవియట్ యూనియన్ కాలం నుంచీ రష్యాకు క్యూబా మిత్రదేశం. దానికితోడు చైనాలతోనూ సత్సంబంధాలు ఉండటంతో క్యూబాపై అమెరికా చాలా కాలం ఆంక్షలు కొనసాగించింది. ఎలాగైనా క్యూబాను తమ చెప్పు చేతల్లోకి తీసుకోవాలని ప్రయత్నించింది. క్యూబాపై ఉగ్రవాద దేశం ముద్రవేసింది. ఆ దేశ అధ్యక్షుడు ఫిడెల్ క్యాస్ట్రోను పదవి నుంచి దింపేయడానికి పలుమార్లు ప్రయత్నించి, విఫలమైంది. 2018లో ట్రంప్ అధ్యక్షుడయ్యాక క్యూబాను ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశంగా ప్రకటించారు. వెనెజువెలా నుంచి వద్దన్నా చమురు కొంటోందంటూ ఆంక్షలను కఠినతరం చేశారు.

## గ్రీన్‌లాండ్‌పై అమెరికా కన్ను: డెన్మార్క్ ప్రధాని వ్యాఖ్యలు

బెర్లిన్: అమెరికా గ్రీన్‌లాండ్‌ను బలవంతంగా స్వాధీనం చేసుకోవాలని చూస్తే, అది 'నాటో' కూటమి అంతానికి దారితీస్తుందని డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ స్పష్టం చేశారు. "అమెరికా ఒకవేళ నాటోలోని తోటి దేశంపై సైనిక దాడికి దిగితే, అంతటితో అంతా ముగిసినట్లే. రెండో ప్రపంచ యుద్ధం ముగిసినప్పటి నుంచి మనకు రక్షణగా ఉన్న నాటో కూటమి ఆ క్షణమే కనుమరుగవుతుంది" అని మెటె పేర్కొన్నారు. ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు అంతర్జాతీయ శాంతి ఒప్పందాలనే ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. "మరో 20 రోజుల్లో గ్రీన్‌లాండ్ విషయం తేలుస్తా" అన్న ట్రంప్ వ్యాఖ్యలపై ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. డెన్మార్క్ వాదనకు ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, పోలాండ్, స్పెయిన్, బ్రిటన్ దేశాలు పూర్తి మద్దతు ప్రకటించాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, బ్రిటన్ ప్రధాని కైర్ స్టార్మర్ సహా పలువురు ఐరోపా నేతలు మంగళవారం ఉమ్మడి ప్రకటన చేస్తూ గ్రీన్‌లాండ్ ఎవరి సొత్తు కాదని, అక్కడి ఖనిజ సంపద ఆ భూభాగం ప్రజలకే చెందుతుందని చెప్పారు.




# వైభవ్ దండయాత్ర.. సఫారీ ఓటమి

### *చివరి వన్డేలోనూ భారత్ ఘన విజయం - అండర్ 19 వన్డే సిరీస్ 3-0తో కైవసం*

టీమిండియా యంగ్ హిట్టర్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసాల పర్వం కొనసాగుతోంది. ఫార్మాట్లతో సంబంధం లేకుండా చెలరే గిపోతున్నాడు. అసలు భయం అనేది లేకుండా నిర్దాక్షణ్యంగా బౌలర్లపై విరుచుకుపడుతున్నాడు. ఇంకా చెప్పాలంటే.. ఈ 14 ఏళ్ల కుర్రాడి బ్యాటింగ్ చూసి బౌలర్లే వణికిపోతున్నారు. ఇప్పటికే అనేక మ్యాచుల్లో తనదైన విధ్వంసాన్ని చూపిన వైభవ్.. ఇవాళ భారత అండర్-19 జట్టు సౌతాఫ్రికాతో జరుగుతున్న మూడో వన్డేలో చుక్కలు చూపించాడు. వైభవ్ బాదుడుతో 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 393 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యచేధనలో దక్షిణాఫ్రికా 149 పరుగులకు ఆలౌట్ అయింది. మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకుంది. వైభవ్ సిక్సర్ల మోతకు సఫారీ బౌలర్ల జడుసుకున్నారు. కేవలం 74 బంతుల్లోనే 127 పరుగులు చేశాడు. అందులో 10 సిక్సర్లు, 9 ఫోర్లు ఉన్నాయి. ప్రస్తుతం భారత అండర్-19 జట్టు సౌతాఫ్రికా పర్య టనలో ఉంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా చివరి యూత్ వన్డే జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచిన దక్షణాఫ్రికా అండర్-19 జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో యువ భారత్ బ్యాటింగ్‌తో చెలరేగింది. ఓపెనర్లు వైభవ్ (127), ఆరోన్ జార్జ్(118) సెంచరీలతో చెలరేగారు. వేదాంత్ త్రివేది 34, ఎషాన్ 28 పరుగులు చేశారు.

**కొనసాగుతున్న వైభవ్ విధ్వంసం**

వైభవ్ సూర్యవంశీ ఎక్కడా తగ్గడం లేదు. తన విధ్వంసకరమైన ఆటను కొసాగిస్తూనే ఉన్నాడు. రెండో వన్డేలోనూ ఇదే తరహాలో మెరుపు అర్ధ సెంచరీ (68) చేశాడు. అంతకుముందు విజయ్ హజారే ట్రోఫీలో అరుణాచల్ ప్రదేశ్‌పై ఉగ్రరూపం దాల్చి ఏకంగా 190 పరుగులు చేశాడు. ఈ క్రమంలో తృటిలో డబుల్ సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. అంతకంటే ముందు అండర్-19 ఆసియా కప్‌లో యూఏఈపై సూపర్ సెంచరీ (171) కొట్టాడు. అదే టోర్నీలో మలేషియాపై మెరుపు అర్ధ సెంచరీ చేశాడు. కేవలం ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ లోనే దురదృష్టవశాత్తు తక్కువ పరుగులకే ఔటయ్యాడు. ఇటీవలికాలంలో వైభవ్ ప్రతి రెండు, మూడు ఇన్నింగ్స్‌లకు అర్ధ శతకం కానీ శతకం కానీ చేశాడు. సౌతాఫ్రికాలో పర్యటిస్తున్న భారత వన్డే జట్టుకు వైభవే కెప్టెన్. అండర్-19 ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా భారత జట్టు సౌతాఫ్రికాలో పర్యటిస్తోంది. అండర్-19 ప్రపంచకప్ జింబాబ్వే, నమీబియా వేదికలుగా జనవరి 15 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో భారత్ ఆయుశ్ మాత్రే సారథ్యంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.

## టీ20 ప్రపంచకప్‌కు న్యూజిలాండ్ జట్టు ప్రకటన

### కెప్టెన్‌గా ఆల్‌రౌండర్ మిచెల్ శాంట్నర్

టీ20 ప్రపంచ కప్ 2026 సమీపిస్తుంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 మధ్య ఈ మెగా టోర్నీ జరగనుంది. దీనికి భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. తాజాగా దీనికి సంబంధించి న్యూజిలాండ్ తమ జట్టును ప్రకటించింది. స్పిన్ ఆల్‌రౌండర్ మిచెల్ శాంట్నర్ కెప్టెన్‌గా వ్యవహరించ నున్నాడు. 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. ఈ ప్రపంచ కప్ కంటే ముందు న్యూజిలాండ్ జట్టు జనవరి 11 నుంచి భారత్‌లో పర్యటించనుంది. ఇందులో భాగంగా మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. టీ20 వరల్డ్ కప్‌లో గ్రూప్ స్టేజిలో న్యూజిలాండ్.. ఫిబ్రవరి 8న చెన్నై వేదికగా అఫ్గని స్థాన్‌తో, ఫిబ్రవరి 10న అదే వేదికగా యూఏఈతో, ఫిబ్రవరి 14న అహ్మదాబాద్ వేదికగా దక్షణాఫ్రికాతో, ఫిబ్రవరి 17న చెన్నై వేదికగా కెనడాతో తలపడనుంది.

**న్యూజిలాండ్ టీ20 ప్రపంచ కప్ జట్టు..**

మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), డెవన్ కాన్వే (వైట్ కీపర్), ఫిన్ అలెన్ (వికెట్ కీపర్), టిమ్ సీఫెర్ట్ (వికెట్ కీపర్), మిచెల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, జాకబ్ డఫీ, లూకీ ఫెర్గూసన్, మ్యాట్ హెన్రీ, డారెల్ మిచెల్, ఆడమ్ మిలైన్, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, ఇష్ సోధీ.


## అర్జున్ టెండుల్కర్ వివాహం..డేట్ ఫిక్స్!

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ తనయుడు అర్జున్ టెండుల్కర్ నిశ్చితార్థం గతేడాది జరిగింది. ముంబై పారిశ్రామికవేత్త రవి ఘాయ్ మనవరాలు సానియా చందోక్‌తో అతడి నిశ్చితార్థం జరిగింది. తాజాగా ఈ జంట పెళ్లి ముహూర్తం కూడా ఫిక్స్ అయినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ మార్చ్‌లోనే వారు పెళ్లిపీటలెక్కనున్నట్టు సమాచారం. అయితే, ఈ వార్తలపై సచిన్ కుటుంబం స్పందించాల్సి ఉంది. గతేడాది ఆగస్టులో అర్జున్, సానియాల నిశ్చితార్థం జరిగింది. సన్నిహితులు, స్నేహితుల మధ్య గోప్యంగా ఈ వేడుక జరిగింది. ఈ విషయమై మీడియాలో వచ్చిన వార్తల గురించి అభిమానులు ఎక్స్ వేదికగా సచిన్‌ను ప్రశ్నించారు. దీంతో, సచిన్.. తన తనయుడి నిశ్చితార్థం జరిగిందని తొలిసారిగా ధ్రువీకరించారు. అతడు తన జీవితంలో ఓ కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని కూడా కామెంట్ చేశారు. ఇక జాతీయ మీడియా ప్రకారం, మార్చ్ 5న అర్జున్, సానియాల వివాహం జరగనుంది.

మార్చ్ 3 నుంచే ఇందుకు సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. అయితే, నిశ్చితార్థం లాగానే పెళ్లిని కూడా నిరాడంబరంగా అత్యంత సన్నిహితులు, ఇతర ప్రముఖుల మధ్య నిర్వహించేలా సచిన్ కుటుంబం ప్లాన్ చేస్తోంది. పలువురు క్రిట్ ప్రముఖులు కూడా ఈ పెళ్లికి హాజరు కానున్నారు.

## యాషెస్ టెస్ట్..పోరాడుతున్న ఇంగ్లండ్

- నాలుగో రోజు ముగిసిన ఆట
- 8 వికెట్లు కోల్పోయి 302 పరుగులు
- ప్రస్తుతం 119 పరుగుల ఆధిక్యం
- సెంచరీతో ఆదుకున్న జాకబ్ బెథేల్




యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా-ఇంగ్లండ్ సిడ్నీ వేదికగా ఐదో టెస్టులో తలపడుతున్నాయి. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 75 ఓవర్లు ఆడి 8 వికెట్ల నష్టానికి 302 పరుగులు చేసింది. ఆసీస్‌పై 119 పరుగుల ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. ఇంగ్లండ్ యువ ప్లేయర్ జాకబ్ బెథెల్(142లి) టెస్టుల్లో తన తొలి శతకాన్ని నమోదు చేశాడు. బెథెల్‌తో కలిసి హ్యారీ బ్రూక్(42).. 102 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. డ్రైట్(42) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లంతా తీవ్రంగా విఫలమయ్యారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో క్రాలీ(1), రూట్(6), విల్ జాక్స్(0), జెమీ స్మిత్(26), స్టోక్స్(1), కార్సే(16) ఘోరంగా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో వెబ్‌స్టర్ 3, బోలాండ్ 2, నీసర్, స్టార్క్ తలో వైట్ పడగొట్టారు. అంతకుముందు 518/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ జట్టు 133.5 ఓవర్లలో 567 పరుగులకు ఆలౌటైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి 129 పరుగులతో నిలిచిన స్టీవ్ స్మిత్ 138 (220 బంతుల్లో 16 ఫోర్లు, 1 సిక్స్) రన్స్ చేసి ఔటయ్యాడు. 48 పరుగులతో క్రీజులోకి వచ్చిన వెబ్‌స్టర్ 71 (87 బంతుల్లో, 7 ఫోర్లు) పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మిచెల్ స్టార్క్ 5, బోలాండ్ డకౌట్‌గా వెనుదిరిగారు. ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్, జోష్ టంగ్ తలో 3, బెన్‌స్టోక్స్ 2, విల్ జాక్స్, జాకబ్ బెథెల్ చెరో వైట్ తీసుకున్నారు.

## ఆరు నెలలకు మించి బతకను అన్నారు

### *క్యాన్సర్ నాటి రోజులను గుర్తు చేసుకున్న యువరాజ్*



టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్‌సింగ్.. తన జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొన్నాడు. ప్రాణాంతక క్యాన్సర్‌ను జయించాడు. క్యాన్సర్‌తో బాధ పడుతూనే. టీమిండియా 2011 ప్రపంచ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. యువీ సాధించిన ఘనతలు ఎన్నో ఉన్నప్పటికీ.. అతడు పడ్డ కష్టాలు కూడా అంతే ఉన్నాయి. తాజాగా అతడు క్యాన్సర్ బారిన పడిన రోజుల్లో తనకు ఎదురైన అనుభవాలను పంచుకున్నాడు. 'మూడు నుంచి ఆరు నెలలకు మించి బతకను అని డాక్టర్లు చెప్పారు. క్యాన్సర్ ట్యూమర్ నా ఊపిరితిత్తి, హృదయం మధ్యలో ఉందన్నారు. అది నరంపై ఒత్తిడి తెస్తుందని చెప్పారు. ఒకవేళ నేను కీమో థెరపీకి వెళ్లకుంటే గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా ఉందని వైద్యులు నన్ను హెచ్చరించారు. టెస్టు క్రికెట్ ఆడటం కోసం ఆస్ట్రేలియాలో పర్యటించాల్సిన సమయంలోనే క్యాన్సర్ చికిత్స కోసం అమెరికా వెళ్లాల్సి వచ్చింది. నేను దాదాపు ఏడేళ్లు వేచి చూశాను. సుమారు 40 టెస్టులకు బెంచ్‌కే పరిమితం అయిన తర్వాత నాకు అవకాశం వచ్చింది. టెస్టుల్లో నా స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలనుకున్నా. కానీ నేను క్యాన్సర్ చికిత్స కోసం అమెరికా వెళ్లాల్సి వచ్చింది. అంతకు మించి నా ముందు మరో దారి లేకపోయింది' అని యువీ వివరించాడు.

**పునర్జన్మలా అనిపించింది..**

'2011-2012లో అమెరికాలో కీమో థెరపీ చేయించు కున్నా. అప్పుడు డాక్టర్ల మాటలు నాలో ఎంతో ధైర్యాన్ని నింపాయి. నేను క్యాన్సర్‌ను జయించి.. ఆరోగ్యంగా నడుచు కుంటూ ఆసుపత్రి నుంచి వెళ్లిపోతానని డా.ఐన్‌హార్న్ చెప్పారు. ఆ మాటలు నాకు బలాన్నిచ్చాయి. నేను క్యాన్సర్ నుంచి కోలుకున్నాక.. ఇకపై క్రిట్ ఆడొచ్చని వారు చెప్పాక.. అది నాకు పునర్జన్మలా అనిపించింది' అని యువీ వివరించాడు. క్యాన్సర్ నుంచి కోలుకున్న తర్వాత యువరాజ్ సింగ్ టీమిండియా తరపున పలు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. 2013లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో అతడు కేవలం 35 బంతుల్లోనే 77లి పరుగులు సాధించాడు. అలాగే వన్డేల్లో తన వ్యక్తిగత అత్యధిక స్కోర్ 150 పరుగులను ఇంగ్లాండ్‌పై కటక్ వేదికగా 2017లో జరిగిన మ్యాచ్‌లో సాధించాడు. తర్వాత అదే సంవత్సరం వెస్టిండీస్ టూర్‌లో అతడు చివరిసారిగా మైదా నంలో కనిపించాడు. అనంతరం 2019లో యువరాజ్ సింగ్ అంతర్జాతీయ క్రిట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.

## గొప్పల కోసం బంగ్లా క్రికెట్ బోర్డు తిప్పలు

### *టీ20 వరల్డ్ కప్‌కు భద్రతా కారణాల సాకు - తాము భారత్‌లో ఆడబోమని ఐసీసీకి లేఖ*




భారత్, బంగ్లాదేశ్ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇండియాకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ క్రిట్ బోర్డ్ పలు నిర్ణయాలు తీసుకుంది. వచ్చే నెలలో జరగనున్న టీ20 వరల్డ్ కప్ 2026 భద్రతా కారణాలను సాకుగా చూపుతూ.. తాము భారత్‌లో ఆడబోమని ఇంటర్నేషనల్ క్రిట్ బోర్డ్(ఐసీసీ)కి లేఖ రాసింది. భారత్‌లో జరిగే మ్యాచులను మరో చోటుకు తరలించాలని బంగ్లాదేశ్ క్రిట్ బోర్డ్ ఐసీసీకి విజ్ఞప్తి చేసింది. అయితే ఐసీసీ ఇంతవరకు దీనిపై అధికారికంగా ఏవిధమైన ప్రకటన కూడా విడుదల చేయలేదు. బంగ్లాదేశ్ విజ్ఞప్తిని తోసిపుచ్చిందని వార్తలు కూడా వచ్చాయి. అయితే బంగ్లాదేశ్ మాత్రం ప్రపంచం ముందు లేని గొప్పలు ప్రదర్శించేందుకు విశ్వ ప్రయత్నం చేస్తోంది. తన ప్రతిపాదనలు ఐసీసీకి అందాయని, సానుకూలంగా స్పందించిందని తాజాగా బీసీబీ ప్రకటన విడుదల చేసింది. 'భద్రత కారణాల రీత్యా బంగ్లా క్రిటర్లు భారత్‌కు వెళ్లలేరని ఇంటర్నేషనల్ క్రిట్ కౌన్సిల్‌కి.. బంగ్లా క్రికెట్ బోర్డు ప్రతిపాదన చేసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని విజ్ఞప్తి చేసింది. ఈ అభ్యర్థనను ఐసీసీ అందుకుంది. బీసీబీతో కలిసి పనిచేసేందుకు ఐసీసీకి కూడా సానుకూలంగా స్పందించింది' అని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ తెలిపింది. భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 మధ్య టీ20 వరల్డ్ కప్ జరగనుంది. అయితే షెడ్యూల్ ప్రకారమే బంగ్లా తమ మ్యాచ్ లను కోల్‌కతా, ముంబైల్లో ఆడాల్సి ఉంది. గ్రూప్- సిలో ఉన్న ఆ జట్టు ఫిబ్రవరి 7న తన తొలి మ్యాచ్‌ను వెస్టిండీస్‌తో ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఇంగ్లాండ్, ఇటలీ, నేపాల్‌తో తలపడాలి. ప్రపం చకప్ ప్రారంభానికి సరిగ్గా నెలరోజుల సమయమే ఉన్నందున ఇప్పటికిప్పుడు వేదికలను మార్చడం దాదాపు అసాధ్యమని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.